సాక్షి 24|7
సిద్దిపేట
బుధవారం 30-8-2017

ఏ గ్రేడ్?!



'ఏ ప్లస్ ప్లస్'పై ఆశలు

- నేడు కళాశాలకు న్యాక్ బృందం
- రెండు రోజుల పాటు పరిశీలన



సిద్దిపేటఎడ్యుకేషన్:

ఎందరో ప్రముఖులకు విద్యాబుద్ధులు నేర్పి.. ప్రైవేటు కళాశాలలను తలదన్నే రీతిలో కొనసాగుతోన్న సిద్దిపేట డిగ్రీ కళాశాల మరో 'గుర్తింపు' పరీక్షకు సిద్ధమైంది. ఇప్పటికే దశల వారీగా ఏ, ఏ ప్లస్ గ్రేడులు పొంది.. తాజాగా ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ కోసం వేచిచూస్తోంది. 1956లో రెండు కోర్సులు, 30 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాల ప్రస్తుతం 17 యూజీసీ, 6 పీజీ కోర్సులు ఆఫర్ చేస్తూ 3 వేల మంది విద్యార్థులకు విద్యనందిస్తోంది. మరోపక్క ఒక ఎన్‌సీసీ, 6 ఎన్ఎస్ఎస్ బృందాలతో విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావాలను పెంపొందిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నుంచి ఎందరో విద్యార్థులు ఈ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు పొందేందుకు పెద్ద

- మిగతా 2లో ▶

రైతుల అభిప్రాయాలు, సూచనల మేరకు మద్దతు ధర ఉండేలా రైతు సమన్వయ సమితులు కీలక భూమిక పోషించనున్నాయి.

పంట ఖర్చు, పెట్టుబడి, రైతు కష్టం మొదలైనవన్నీ లెక్కించి పంటకు మద్దతు ధర ఎంత నిర్ణయించాలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న రైతు సమన్వయ సమితులు నిర్ణయిస్తాయి.

భూ నమూనాలు, వాటి ఫలితాల ఆధారంగా ఏ పంటను వేయాలి? ఎప్పుడు సాగు చేయాలి? చీడపీడల నివారణ, నూతన వ్యవసాయ పద్ధతుల వంటి వాటిపై వ్యవసాయ అధికారుల, నిపుణుల సలహా సూచనలు అందుతాయి

వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరానికి రూ.4 వేల చొప్పున అందించే పంటల పెట్టుబడి రాయితీ పంపిణీ నిజ రైతులకే అందేలా ఈ సమితులే చూడాల్సి ఉంటుంది.

పంట రుణం, సబ్సిడీ వంటివి ఎలా అందుతున్నాయో సమితి పర్యవేక్షిస్తుంది

సమన్వయ సమితితో ఊతం

- గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ఏర్పాటు
- రైతుల అవసరాలకు రూ.500 కోట్ల నిధి
- ఇబ్బందికర పరిస్థితుల్లో రుణాల వితరణ
- రైతు సమితుల తీర్మానాలకు ప్రాధాన్యం
- మద్దతు ధర అంశం కర్షకుల చేతిలోనే..
- 1 నుండి 9వ తేదీ వరకు కమిటీల ఎంపిక



రైతే రాజు

సాక్షి, సిద్దిపేట:

రైతు సమన్వయ సమితుల ఏర్పాటు ప్రకటన నేపథ్యంలో జిల్లాలో సందడి మొదలైంది. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు రైతు సంఘాల ఏర్పాటు, అందులో రైతుల భాగస్వామ్యం, మహిళా రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలనే ప్రభుత్వ ఉత్తర్వులతో అటు రైతాంగం, ఇటు యంత్రాంగంలో హడావుడి నెలకొంది. సెప్టెంబర్ 1 నుండి 9 వరకు సమితుల కసరత్తు పూర్తి చేయాలనే ఆదేశాలతో అధికారులు ఆ పనిలో నిమగ్నమయ్యారు.

సెప్టెంబర్ 1 నుండి 9 లోపు..

జిల్లాలోని 399 రెవెన్యూ గ్రామ పంచాయతీల పరిధిలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో గ్రామంలోని ప్రతీ రైతు సభ్యుడిగా ఉంటారు. వీరి నుండి ప్రతీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత నిస్తూ 15 మందితో కమిటీ ఏర్పాటవుతుంది. ఇందులో మూడో వంతు ప్రాతినిధ్యం మహిళల (ఐదుగురు)కు కేటాయిస్తారు. ఇలా ప్రతీ గ్రామం నుంచి 15 మంది చొప్పున ఎన్నుకున్న కమిటీల ద్వారా మండల స్థాయిలో 24

- మిగతా 2లో ▶

మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ ఎంట్రన్స్‌లో కుమార్ ఫస్ట్


ధర్మారం కుమార్

మిరుదొడ్డి(దుబ్బాక): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ పీజీ ఎంట్రెన్స్‌లో మిరుదొడ్డికి చెందిన యువకుడు ధర్మారం కుమార్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటాడు. రెండు నెలల క్రితం తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన మాస్టర్ ఆఫ్ ఫోక్ ఆర్ట్స్ పీజీ ఎంట్రెన్స్ టెస్టు పరీక్షలు రాసి రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి అబ్బుర పర్చాడు. కుమార్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంపై ఎంపీటీసీ గొట్టం భైరయ్య, తోట వెంకట్‌రెడ్డి, అందె రామచంద్రం, స్పందన యూత్ గౌరవ అధ్యక్షుడు ఎర్రోల్ల హరిబాబు, ధర్మారం దశరథం హర్షం వ్యక్తం చేశారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ


నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

సిద్దిపేటఅర్బన్: న్యాయస్థానాల్లో తగినంత సిబ్బందిని, జడ్జీల నియామకం చేయకుండా సత్వరమే కేసులను పరిష్కారించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను నిరసిస్తూ మంగళవారం సిద్దిపేట కోర్టులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటలింగం మాట్లాడుతూ న్యాయస్థానాల్లో మౌలిక వసతులు కల్పిస్తేనే కేసులు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. మార్చిలోగా కొన్ని కేసులను తప్పనిసరిగా పరిష్కరించాలని ప్రభుత్వాలు ఆదేశించడం సరికాదన్నారు. అంతకు ముందు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శ్రీకర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు సాయిబాబా, జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, కనకయ్య, చారి, నాగరాజు, శ్రీనివాస్, బాపురావు, బాబు, అర్షదుల్లా పాల్గొన్నారు.

రైతు సమితుల్లో దళిత, గిరిజనులకు చోటివ్వాలి


డీబీఆర్‌సీ సమావేశం దృశ్యం..

సిద్దిపేట కమాన్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు సమన్వయ సమితుల్లో దళిత, గిరిజనులకు 20 శాతం ప్రాధాన్యత కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట అంబేద్కర్ భవనంలో దళిత, గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధిపై సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంరద్భంగా శంకర్ మాట్లాడుతూ దళితుల భూ పంపిణీ పథకాన్ని సక్రమంగా అమలు చేసి భూమి లేని దళితులకు భూ పంపిణీ చేసి, విత్తనాలు, సాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న యంత్రలక్ష్మి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 95 శాతంతో ట్రాక్టర్లు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘుపతిరావు, డీబీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల గోపాల్, సీసీసీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి, ఆర్ఎస్‌వీ నాయకుడు సూరన్న, సీసీసీ నాయకురాలు జ్యోతి, శ్వేత, డీబీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

వీఆర్‌ఓ సస్పెన్షన్

సిద్దిపేటటౌన్: ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో విఫలమైన సిద్దిపేట పట్టణ వీఆర్‌ఓ ఇల్లందుల వెంకటేశ్‌ను జిల్లా కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణంలోని హైదరాబాద్ వెళ్లే దారిలో రహదారికి పక్కన గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాగా, ఆయన ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. పైగా, ఆక్రమణ సమాచారాన్ని పై అధికారులకు తెలపలేదు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జరిగిన మొత్తం ఉదంతంపై శాఖాపరమైన విచారణ జరిపించారు. ఆపై వీఆర్ ఓ ఇల్లందుల వెంకటేశ్‌నును సస్పెండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

హోరెత్తిన జానపద జాతర

ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జానపద జాతర జరిగింది. డీపీఆర్‌ఓ శ్రీనివాస్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కొండ భూదేవి గార్డెన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జానపద ర్యాలీ నిర్వహించారు. దారి పొడువునా చిందు యక్షగానం, బైరి ఆటలు, కోలాటం, బోనాలు, బతుకమ్మ, ఒగ్గు కళారూపాలను ప్రదర్శించారు.

–ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)









రైతే రాజు

▶మొదటిపేజీ తరువాయి

మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తారు. మండల కమిటీల ద్వారా జిల్లా స్థాయిలో 24 మందితో రైతు సమన్వయ సమితి ఏర్పాటవుతుంది. మండల, జిల్లా స్థాయి సమితుల్లో 8 మంది చొప్పున మహిళలకు చోటిస్తారు. ఆపై రాష్ట్ర స్థాయిలో 42 మందితో సమితిని ఏర్పాటు చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం వచ్చే నెల 9 వరకు పూర్తి కావాలి. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల రైతు సమన్వయ సమితులకు భారీ నీటిపారుదల, మార్కెటింగ్‌శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారు.

రైతు అవసరాలకు నిధి

వ్యవసాయం సాఫీగా సాగేందుకు రైతుల అవసరాల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం దీనికి బడ్జెట్ నుండి రూ.500 కోట్లు కేటాయించనుంది. పంట రైతుల చేతికొచ్చే సమయానికి తక్కువ ధర పలకడం, తర్వాత ధర పెరిగిన సందర్భాలు పలుమార్లు ఎదురవుతుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ గోదాంలలో పంటను నిల్వ చేసుకోవచ్చు. ఈ నిల్వల ఆధారంగా నిధి నుంచి రైతులకు ఏడాది పాటు వడ్డీలేని రుణం అందచేస్తారు. దీంతో పంటలకు రేటు వచ్చిన తర్వాత వాటిని అమ్మి నిధి నుంచి పొందిన రుణం చెల్లించాల్సి ఉంటుంది. అదను ప్రకారం ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేయడం, పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం, పంటలను అడ్డికి పావుసేరు అమ్మడం వంటి పరిస్థితులకు అడ్డుకట్ట పడుతుంది.

సమితులతో రైతుకు ఉపయోగం

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే రైతు సమన్వయ కమిటీలు మం చి ఫలితాలిస్తాయి. రైతులను ఒక్కచోటికి చేర్చడం, వారి నిర్ణయానికి ప్రాధాన్యం లభిస్తుంది. వ్యవసాయ నిధి ద్వారా రైతుల అవసరాలు తీరుతాయి. ప్రభుత్వ పథకాలు, సలహా సూచనలు సక్రమంగా రైతులకు అందుతాయి. అధికారులకు రైతులకు మధ్య అనుసంధానంగా వ్యవసాయ శాఖ పనిచేస్తుంది.

– శ్రవణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి

వినాయక బందోబస్తుపై సమీక్ష


అధికారులతో సమీక్షలో చంద్రశేఖరరెడ్డి..

సిద్దిపేటఅర్బన్: వినాయక నిమజ్జనంపై ఇన్‌చార్జీ పోలీసు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అంతరాయాలు జరగకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలను నిర్వహించేలా ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏసీపీ నర్సింహారెడ్డి, సీఐలు నందీశ్వర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

‘ఏ’ గ్రేడ్?!

▶మొదటిపేజీ తరువాయి

ఎత్తున పోటీ పడేవారు. మంత్రులు, ఉన్నతాధికారుల సిఫారసులు కూడా భారీగానే వచ్చేవంటే ఈ కళాశాలలో చేరికకు ఎంత డిమాండో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్‌లైన్ చేశారు. విద్యారంగంలో ఈ కళాశాల ప్రగతిని గుర్తించడంతో పాటు బోధన, పరిశోధన, మూల్యాంకనం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని జాతీయ స్థాయిలో కళాశాలలకు గుర్తింపునిచ్చే న్యాక్ బృందం 2005లోనే ఈ కళాశాలకు ‘బీ’ గ్రేడ్‌ను అందించింది. రెండో విడత రీ అక్రిడిటేషన్ కోసం 2011లో దరఖాస్తు చేసుకోగా న్యాక్ బృందం కళాశాలను సందర్శించి విద్యాప్రమాణాలు, సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి ఏ ప్లస్ గ్రేడ్‌ను అందించింది.

ఈసారి ఏ ప్లస్ ప్లస్ లక్ష్యం

ఈ ఏడాది న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించేందుకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌డ్డి, అధ్యాపక బృందం కృషి చేస్తోంది. ఇందుకోసం కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. అదే స్థాయిలో ఉత్తమ బోధనను అందించేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. అతి పెద్ద లైబ్రరీతో పాటు, అందులో 14 కంప్యూటర్లను సమకూర్చారు. తెలుగు భాష అభివృద్ధి కోసం తెలుగు పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించారు. విశాలమైన మైదానం, ప్రయోగశాలలు, అధునాతన వ్యాయామశాల తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఇంకా, పరిశ్రమలు, విద్యాసంస్థలతో ఒప్పందాలు, జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారు. ఏటా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించేందుకు పూర్వ విద్యార్థులు సహకరిస్తున్నారు. కళాశాలలో క్యాంటీన్ ఏర్పాటుకు రూ. 12 లక్షలను పూర్వ విద్యార్థులు అందించారు. డాక్టరేట్లు ఉన్న అధ్యాపక బృందం అత్యుత్తమ బోధన, సలహాలు, సూచనలతో విద్యార్థులు మంచి మార్కులతో పాసవుతున్నారు. బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు, ఉస్మానియాలో పొలిటికల్ సైన్స్ ఎంట్రెన్స్‌లలో కళాశాల విద్యార్థులు మొదటి ర్యాంకులు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఇక్కడి విద్యార్థులు దేశ వ్యాప్తంగా వివిధ వర్సిటీలు నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు.


సాధిస్తాం..



కళాశాలకు న్యాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధిస్తామన్న నమ్మకం ఉంది. ఆ దిశగా ఏడాదిగా అధ్యాపక, అధ్యాపకేతర బృందం నిబద్ధతతో పనిచేస్తోంది. కళాశాలకు మౌలిక వసతులను సమకూర్చేందుకు మంత్రి హరీశ్‌రావు చొరవ చూపుతున్నారు. తన నిధుల నుంచి ఈ ఏడాది రూ.20 లక్షలు కేటాయించారు.

– శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్

దేవుడా నరకం అనుభవిస్తున్నా...


హాస్టల్‌లో గదిలోని గోడపై విద్యార్థుల రాతలు

- రత్నపురి కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యపై దర్యాప్తు
- హాస్టల్ గది గోడలపై తమ ఇబ్బందులు రాసిన స్టూడెంట్స్
- సహస్ర మృతిపై ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

హత్నూర(సంగారెడ్డి)

‘దేవుడా నరకం అనుభవిస్తున్నా.. ఈ కాలేజీలో చదవడం వ్యర్థం’.. ఇలా హాస్టల్ గోడపై తన ఆవేదనను వెళ్లగక్కి ఆదివారం రాత్రి ఆత్యహత్య చేసుకుంది రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని. హత్నూర మండలం తుర్కలఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్‌లో నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన అనాకపల్లి రాజశేఖర్, అరవింద దంపతుల కుమార్తె సహస్ర(17) పాలిటెక్నిక్ కాలేజీలోని ఆదివారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతురాలి తండ్రి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై రాజేశ్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిల్ కళాశాలలో క్లూ టీమ్‌తో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న గదితో పాటు పక్కన గదులు, కళాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సహస్ర తన గదిలో గోడపై.. ‘దేవుడా నరకం అనుభవిస్తున్నా.. ఈ కాలేజిలో చదవడం వ్యర్థం..’ అని రాసి ఉండటంతో పాటు ఇతర గదుల్లో కూడా విద్యార్థినులు తమ ఇబ్బందులను ఇదే విధంగా గోడలపై రాసినట్టు ఎస్సై రాజేశ్‌నాయక్ తెలిపారు. హాస్టల్‌కు మహిళా వార్డెన్, ఏఎన్ఎం లేని విషయం తమ దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు. సహస్ర ఆత్మహత్యతో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.


హాస్టల్‌లో ఆధారాలు సేకరిస్తున్న క్లూ టీమ్


సహస్ర మృతదేహం

పొగాకు అక్రమ తరలింపు.. డీసీఎం సీజ్


సీజ్ చేసిన వాహనం వద్ద పోలీసులు

జహీరాబాద్: పక్క రాష్ట్రం కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పొగాకు ఉన్న వ్యాన్‌ను మంగళవారం చిరాగ్‌పల్లి పోలీసులు సీజ్ చేశారు. సీఐ నాగరాజ్ కథనం ప్రకారం.. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన యూనస్ కర్ణాటకలోని బీదర్‌లో ఓ ట్రాన్స్‌పోర్టులో సోయాబీన్ తరలించేందుకు వాహనాన్ని బుక్ చేశాడు. అయితే, వ్యాన్‌లో సోయాబీన్‌కు బదులు పొగాకు తరలిస్తున్నాడు. వాహనం పటాన్‌చెరు దాటిన తర్వాత తనకు ఫోన్ చేయాల్సిందిగా ట్రాన్స్‌పోర్టుకు ఆదేశించాడు. ఈక్రమంలో చిరాగ్‌పల్లి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పొగాకు వ్యాన్‌ను సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేశారు. సరుకు విలువ రూ.4 లక్షలు ఉందని పోలీసులు తెలిపారు. తనిఖీల్లో ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన సోదరుడిపై కేసు

కల్హేర్(నారాయణఖేడ్): పాతకక్షల నేపథ్యంలో గొడవపడి దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు కల్హేర్ ఎస్సై ఏడుకొండలు మంగళవారం తెలిపారు. మండలంలోని బాచేపల్లి నాగనికుంట తండాకు చెందిన రమావత్ చందర్, అతని సోదరుడు రాములు పాతకక్షలతో గొడవకు పాల్పడ్డారు. ఈక్రమంలో చందర్‌పై రాములు దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

పశువులను అడ్డగించిన వ్యక్తులు రిమాండ్

శివ్వంపేట(నర్సాపూర్): పోలీసుల అదుపులో ఉన్న పశువుల వాహనాన్ని అడ్డుకున్న 8 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై గంగరాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 23వ తేదీన నర్సాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా గూడూర్ నుంచి అక్రమంగా డీసీఎం, ఆటోల్లో 20 ఎడ్లు, దూడలు తరలిస్తున్న వ్యక్తులు కనిపించారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించడంతో పోలీసులు కేసు నమోదు చేసి పశువుల వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాగా, నర్సాపూర్ నుంచి పశువులను నాచారంలోని గోశాలకు హోంగార్డులు ఉమేశ్, రాజు తీసుకొస్తుండగా శివ్వంపేట పంచాయతీ మధిర గ్రామం గూడూర్ వద్ద ఎనిమిది మంది అడ్డుకొని పశువులను దింపివేశారు. అంతేకాకుండా హోంగార్డులపై దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మహమ్మద్ అన్వర్, మహమ్మద్ హైమద్, యునూస్, అఫ్జల్, ఉమర్, ఆసిఫ్, ఇలియాస్, యాదుల్లపై కేసులు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు. ఫ్జల్, యాదుల్ పరారీలో ఉన్నారని చెప్పారు. నిందితులను మెదక్ స్పెషల్ మొబైల్ జ్యుడిషియల్ కోర్టులో హాజరుపరిచారు.


నిందితులను చూపుతున్న ఎస్సై

యథేచ్ఛగా రీసైకిల్ చేసిన బియ్యం విక్రయాలు

సరుకును సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

రాయపోలు(దుబ్బాక): మండలంలోని రామారంలో మహాలక్ష్మి రైస్‌మిల్లుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేసి.. రీసైకిల్ చేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. విజిలెన్స్ ఓఎస్డీ విశ్వనాథం, సిద్దిపేట డీఎస్ఓ వెంకటేశ్వర్లు వెల్లడించిన కథనం మేరకు వివరాలు.. రామారంలోని మహాలక్ష్మి రైస్‌మిల్లులో బియ్యం రీసైకిల్ చేసినట్లు సమాచారం అందడంతో విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే రైస్‌మిల్లుపై దాడిచేసి 250 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 50 క్వింటాళ్ల నూకలు సీజ్‌చేసిన అధికారులు సరుకును అక్కడే ఉంచేశారు. దీంతో నిర్వాహకులు మొత్తం 250 క్వింటాళ్ల బియ్యం, నూకలను అమ్మేసుకున్నారు. కాగా, మళ్లీ 250 కిలోల రేషన్ బియ్యాన్ని రీసైకిల్ చేసి.. విక్రయించేందుకు సిద్ధమైన విషయం తెలుసుకొని మంగళవారం అధికారులు దాడులు నిర్వహించారు. ఆపై సరుకును దౌల్తాబాద్‌లోని మండలస్థాయి గిడ్డంగికి తరలించారు. విజిలెన్స్ దాడుల విషయం తెలుసుకున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అక్రమాలకు పాల్పడిన రైస్‌మిల్లును వెంటనే సీజ్ చేయాలని విజిలెన్సు అధికారులకు సూచించారు. అలాగే రైస్‌మిల్లుకు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారుల కమల్‌పాషా, రాములు, వేణుగోపాల్ తదితరులున్నారు.


రీసైకిల్ చేసిన బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రేమ ఓడిపోతుందేమోనని ఆత్మహత్య


రేణుక మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

నిజాంపేట(మెదక్): ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. బచ్చురాజ్‌పల్లి గ్రా మానికి చెందిన కొకట్ల రమేశ్, యాదమ్మ దంపతుల కు మార్తె రేణుక(19) అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించింది. అయితే, ఇద్దరి కులాలు వేరు కావడంతో తమ ప్రేమను తల్లిదండ్రులు ఒప్పుకోరేమో అన్న అనుమానంతో రేణుక సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మంది తాగింది. కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసే సరికి రేణుక విగతజీవిగా కనిపించింది. మృతురాలు తండ్రి రమేశ్ ఫిర్యా దు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

అదుపుతప్పిన కూలీల ఆటో

- ప్రమాదంలో పలువురికి గాయాలు
- చికిత్స పొందుతూ ఒకరు మృతి


బోల్తాపడిన ఆటో, (ఇన్‌సెట్‌లో) చెందు స్వామి మృతదేహం

రాయపోలు(దుబ్బాక): అదుపుతప్పి ఆటో బోల్తా పడటంతో ఒకరు మృతిచెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై స్వామి తెలిపిన వివరాలు.. చేగుంట మండలం రాంపూర్‌కు చెందిన 16 మంది వ్యవసాయ కూలీలు దౌల్తాబాద్ మండలం లింగరాజుపల్లికి చెందిన ఆటోలో తొగుట మండలం లింగాపూర్‌లో పత్తి చేలో కలుపు తీసేందుకు వెళ్తున్నారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి ఎల్లమ్మ ఆలయం సమీపంలో ముందు వెళ్తున్న ఆటోను వీరు ప్రయాణిస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో దాదాపు 10 మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన చెందు స్వామి(52) సిద్దిపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కిచ్చుగారి నర్సవ్వ, కాశమైన యాదవ్వ, చాకలి నర్సవ్వ, చెందు సిద్ధవ్వ, హేమలత, బాలయ్య, శోభ తదితరులు సిద్దిపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

తల్లి మందలించిందని అదృశ్యం

పటాన్‌చెరుటౌన్: ఉద్యోగం చేయాలని తల్లి మందలించడంతో ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండల పరిధి ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బలరాం రెండో కుమారుడు సతీశ్(22) ఏ పని చేయకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. దీంతో అతని ఎక్కడైనా పని చేయడమని తల్లి మందలిండచంతో ఈనెల 26వ తేదీ రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లేకపోవడంతో మంగళవారం పటాన్‌చెరు పోలీసులకు బలరాం ఫిర్యాదు చేశారు.


సతీశ్

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

సిద్దిపేట వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
32.0°/24.6°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి .

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామివారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), ఉ.4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).

ఆలయంలో బుధవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 87 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి,
ఫోన్:95537 83488.





Padi-Panta

నత్రజని లోపం.. పంటకు శాపం

- సస్యరక్షణ చర్యలే పత్తికి ఊతం
- రసాయన మందులతో గులాబీ రంగు పురుగు నాశనం

హుస్నాబాద్‌రూరల్:

తెలంగాణ వ్యవసాయ భూముల్లో ఎక్కువ శాతం నత్రజని లోపం ఉందని, ఎక్కువగా కుస్కీ నేలల్లో నత్రజని శాతం ఉండటం వల్ల పంటల ఎదుగుదలకు శాపంగా మారుతోందని హుస్నాబాద్ వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. నత్రజని లోపాన్ని రైతులు గుర్తించి దశలవారీగా యూరియా, పొటాష్, రసాయన ఎరువులు పంటలకు అందిస్తే మంచి ఎదుగుదల ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం పూత దశలో ఉన్న పత్తి పంటకు గులాబీ రంగు పురుగు ఆశిస్తోందని, నివారణ చర్యలు పాటించి పంటలను కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

గులాబీ రంగు పురుగు

పత్తి పంట పూత దశలో ఉన్నప్పుడు గులాబీ రంగు పురుగులు వచ్చి పూత తినడం వల్ల పువ్వు వాడిపోయి పంటకు నష్టం జరుగుతుంది. గులాబీ రంగు పురుగులను గుర్తించి సస్యరక్షణ చర్యలు తీసుకోంటే పంటల దిగుబడులను పెంచుకోవచ్చు.

సస్యరక్షణ చర్యలు

వేప గింజల కాషాయం 5 మిల్లీలీటర్ల నీటిలో కలిపి పత్తి పంట చేళ్లపై పిచికారీ చేయాలి. రసాయన మందులైన ప్రొఫినోఫాస్స్ 2 మి.లీ.లను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా క్లోరోఫైడ్‌ఫస్ 2 మి.లీ.లను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా ఫినాల్‌ఫాస్ 2 మి.లీ.లను లీటరు నీటిలో కలిపి 45 రోజుల నుంచి 120 రోజుల మధ్యన పంటపై పిచికారీ చేస్తే గులాబీ రంగు పురుగులను నివారించవచ్చు.

పక్షి ఎర స్థావరాలు:

గులాబీ రంగు పురుగుల నివారణకు పక్షి ఎరలు ఏర్పాటు చేయడం వల్ల పురుగులను నివారించవచ్చు. పత్తి పంటలో అక్కడక్కడా పక్షులు వాలే విధంగా కర్రలు ఏర్పాటు చేయాలి. కర్రలపై పక్షులు చేరి పత్తి పంట పువ్వులపై వచ్చే గులాబీ పురుగులను గుర్తించి తినేస్తాయి. ఈ విధంగా గులాబీ రంగు పురుగుల నుంచి పత్తి పంటను కాపాడుకోవచ్చు.


ఎండు తెగులుతో వాడిన పత్తి చేను


నాగరాజు
హుస్నాబాద్ వ్యవసాయాధికారి

ఎండు తెగుళ్ల నివారణ చర్యలు

అధిక వర్షపాతం వల్ల నల్ల రేగడి భూముల్లో నీరు నిలవడం వల్ల పత్తి పంటకు ఎండు తెగుళ్లు వస్తాయి. ఎండు తెగులు ఫంగస్ భూమి లోపల నుంచి పారడం వల్ల పత్తి చెట్టు వాలి.. ఎండి పోయే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు

అధిక వర్షం కురిసినప్పుడు పత్తి పంట చేలో నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలి. ఎండు తెగులు వస్తే 3 గ్రాములు కాఫర్ ఆక్సిక్లోరైడ్‌ను లీటరు నీటిలో కలిపి పత్తి చెట్ల మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి. తెగులు వల్ల ఎండిన పత్తి చెట్లపైనా ఈ రసయనాన్ని పిచికారీ చేయవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	138	158

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు



కొమురవెల్లి(సిద్దిపేట): మల్లన్న ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై రోడ్డు వర్షానికి తెగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజీవ్ రహదారి (సిద్దిపేట కమాన్) నుంచి వచ్చే రోడ్డులో కమాన్ సమీపంలో రోడ్డు కింద భాగం మట్టికొట్టుకుపోవడంతో కిందకు దిగడం ఇబ్బందిగా మారింది. వెంటనే పూడ్చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321


టి.. అంటే టిఫిన్ రెడీ!

రుచి.. శుచి..

- తక్కువ ధరలోనే..
- పట్టణంలో కొత్త ట్రెండ్

సిద్దిపేటఅర్బన్: ఉదయం లేవగానే ఉరుకులు, పరుగులతో హడావుడిగా కార్యాలయానికి నడిచే సగటు పట్టణ జీవికి టిఫిన్ తినేందుకూ తీరిక ఉండదు. ఏ హోటళ్లోకో వెళ్తే అక్కడ నిలబడి వేచి చూసేంత సమయమూ ఉండదు.. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని ప్రారంభించినవే 'మొబైల్ టిఫిన్ సెంటర్లు'. తక్కువ ధరలోనే నాణ్యమైన, రుచికరమైన టిఫిన్లు అందిస్తున్న మొబైల్ సెంటర్లు పట్టణ వాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఫోన్లో ఆర్డరిస్తే చుట్టుపక్కల ఎక్కడికైనా బిర్యానీలు తెచ్చిచ్చే రెస్టారెంట్లు ఏర్పాటైన సిద్దిపేటలో ఇప్పుడు మొబైల్ టిఫిన్ సెంటర్లు కూడా మొదలయ్యాయి. పట్టణంలో పోస్టాఫీస్, ముస్తాబాద్, హౌసింగ్ బోర్డు, తదితర కూడళ్లలో ఉదయాన్నే మొబైల్ టిఫిన్ సెంటర్లు కనిపిస్తున్నాయి. వినూత్నంగా ఆలోచించిన కొందరు ఔత్సాహికులు పట్టణంలో పలుచోట్ల టాటా ఏస్ ఆటోలో టిఫిన్ సెంటర్ నిర్వహణ కోసమే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయించుకున్నారు. ఏదో ఒక కూడలిలో ఆగి స్టవ్ వెలిగించి వేడివేడిగా పూరీ, ఇడ్లీ, వడలు రెడీ చేస్తుంటే అలా రోడ్డున వెళ్లే వారూ ఆరగించకుండా ఉండలేకపోతున్నారు.



కుటుంబానికి ఉపాధి

పట్టణంలోని పలు కుటుంబాలు మొబైల్ హోటల్స్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాయి. కుటుంబంలోని నలుగురు వ్యక్తులతో సెంటర్‌ను సులభంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట సరిపడా సరుకులు తెచ్చుకుని ఉదయం నాలుగింటికి నిద్రలేచి చట్నీ, సాంబార్‌లు తయారు చేసుకుని వాహనాల్లో ఉదయం ఏడు గంటలకల్లా ఏదో ఒక కూడలికి చేరుకుంటున్నారు. 11గంటల లోగా పని ముగించుకుంటున్నారు. వాటికి ఇతర నిర్వహణ వ్యయాలూ ఉండవు. దాంతోనే తక్కువ ధరకే టిఫిన్లు ఇవ్వగలుగుతున్నామంటున్నారు నిర్వాహకులు.

తక్కువ ధరకే..

ఇటీవల టిఫిన్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్కో ప్లేటుకు రూ. 30వరకు చెల్లించాల్సి వస్తోంది. కానీ మొబైల్ టిఫిన్ సెంటర్లలో మాత్రం రూ. 15కే ఇడ్లీ, పూరీ, వడ... ఇలా అన్ని టిఫిన్లు లభిస్తున్నాయి. దాంతో చాలామంది వాటివైపే మొగ్గు చూపుతున్నారు.

రూ. 15కే రుచికరమైన టిఫిన్



ఉదయాన్నే టిఫిన్ చేసొద్దామని హోటల్‌కు బయల్దేరి పోస్టాఫీసు దగ్గర మిత్రుడు కలిస్తే ఆగి మాట్లాడుతున్నా. ఇంతలోనే టాటా ఏస్ వాహనం వచ్చి ఆగింది. అందులోంచి దిగిన కొందరు వ్యక్తులు దాన్ని హోటల్‌గా మార్చి టిఫిన్‌లు సిద్ధం చేశారు. రూ. 15కే రుచికరమైన టిఫిన్ అందించారు.

–బాబ్జి, సిద్దిపేట

హోటల్‌కు బదులు ఇక్కడే...



ఇంట్లో ఎవరూ లేకుంటే ఉదయం ఏదో హోటల్‌కు వెళ్లి టిఫిన్ తినొచ్చేవాళ్లం. ఇటీవల ఓ మిత్రుడు కలిసి టిఫిన్ తినేందుకు హోటల్‌కు వెళ్లాల్సిన పనిలేదని, హోటలే మన దగ్గర్లోకి వచ్చిందని చెప్పాడు. మొబైల్ టిఫిన్ సెంటర్లు చూసి ఆశ్చర్యం వేసింది. అక్కడే టిఫిన్ చేశాం. హోటల్‌లో ఒక్కరికి అయ్యే ఖర్చులో ఇద్దరం ఇక్కడే తినేశాం.

–గంగాధర్, సిద్దిపేట

న్యూస్ బాక్స్

సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం

1న పింఛన్ విద్రోహదినం

- ఉపాధ్యాయ సంఘాల మద్దతు

సిద్దిపేట రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం శాపంగా మారిందని, పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ చేపట్టిన సామూహిక సెలవులకు పీఆర్‌టీయూ మద్దతిస్తోందని అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి తెలిపారు.



బెజ్జంకిలో...

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయులంతా శుక్రవారం సామూహికంగా సెలవులు పెట్టి పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, టీటీఎఫ్ మండలాధ్యక్షుడు నర్సింహాచారి, ఎస్‌టీయూ నాయకులు సత్యం, టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. తెలుగు, హిందీ, పీఈటీ పోస్టులు మంజూరు చేస్తూ వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. శుక్రవారం జరిగే నిరసనలో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బెజ్జంకి(సిద్దిపేట): పింఛన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌ల వద్ద తలపెట్టిన ధర్నాకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సందర్శించి టీపీటీఎఫ్ సభ్యత్వాలను అందించారు. 11ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, శివాజీ, అమరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

చేర్యాల(సిద్దిపేట): గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తెలుగు శాఖ అధ్యక్షులు బాలరాజులు మాట్లాడారు. తెలుగు భాష మాధుర్యం, కమ్మదనాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పుష్ప, త్యాగయ్య, రాజ్‌కుమార్, సాదిక్‌ఆలీ, బాలసుబ్రమణ్యం, పల్లవి, సూర్యనారాయణ, శారద పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో..

జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీధర్, అధ్యాపకులు స్వప్న, విద్యాసాగర్, శ్యాంసుందర్, ఆదిలక్ష్మి, పరుశరాములు, శ్రీనివాసులు, రవి, సుష్మిత, కవిత, రాజ్‌కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

ఎముకల ఫ్యాక్టరీని మూసేయాలని వినతి

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని చుంచనకోట సమీపంలోని ఎముకల ఫ్యాక్టరీని మూసేయాలని ఉపసర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు గ్రామస్తులు తహసీల్దార్ విజయసాగర్‌కు వినతిపత్రం అందించారు. గ్రామ సమీపంలోని గుట్టల్లో ఏర్పాటు చేసిన ఎముకల ప్యాక్టరీ నుంచి వచ్చే దుర్గంధంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కడి నుంచో ఎముకలను తెచ్చి ఇక్కడ చూర్ణం చేసి తిరిగి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని ఆరోపించారు. దుర్గంధంతో ప్రజలు రోగాల పాలవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి ఫ్యాక్టరీని మూసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వడ్లకొండ సంజీవులు, వెంకటేశ్, నర్సిరెడ్డి, చంద్రమౌళి, హరి, రవి, రమేశ్, వెంకటేశ్, మహేందర్, బాలరాజు, శ్రీకాంత్, సిద్దులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

లోకల్ వాయిస్

డ్రైనేజీలు శుభ్రం చేయించాలి



సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట పట్టణంలోని 30వ వార్డులో డ్రైనేజిలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు పేరుకుపోవడంతో దోమలతో అవస్థలు పడుతున్నారు. దానిపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

–రామ్, సిద్దిపేట

ప్రజల సహకారం తప్పనిసరి

జిల్లా డబ్ల్యూహెచ్ఓ ఆఫీసర్ చిరాగ్


న్యాల్‌కల్‌లోని శ్రీవాణి విద్యాలయంలో చిన్నారులకు టీకా మందు వేస్తున్న వైద్య సిబ్బంది

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ కార్యక్రమైన విజయవంతం కావాలంటే ప్రజల సహకారం తప్పనిసరని జిల్లా డబ్ల్యూహెచ్ఓ ఆఫీసర్ చిరాగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని న్యాల్‌కల్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పర్యటించిన ఆయన చిన్నారులకు వేస్తున్న మీజిల్స్, రుబెల్లా టీకా మందు శిబిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చిరాగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 62 శాతం మందికి రుబెల్లా టీకా మందు వేశామన్నారు. జహీరాబాద్, కోహీర్ మండలాల్లో ఓ వర్గానికి చెందిన ప్రజలు సహకరించకపోవడంతో అనుకున్న లక్ష్యం చేరుకోవడం లేదన్నారు. మీజిల్స్, రుబెల్లా టీకా మందు వేసుకోకపోవడంతో మళ్లీ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. సంగారెడ్డి, నారాయణఖేడ్ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది గోపిరాజ్, సరళ, తదితరులు ఉన్నారు.

6 నుంచి కళా ఉత్సవ్ పోటీలు

కొండాపూర్(సంగారెడ్డి): ఏక్ భారత్– శ్రేష్ఠ్ భారత్ అనే ఇతి వృత్తంపై జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ఉన్నత, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళా ఉత్సవ్ 2017 పేరిట పోటీలను నిర్వహించనున్న జిల్లా విద్యాధి/ కారి విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెప్టెంబర్ 6, 7వ తేదీల్లో సంగారెడ్డిలోని గాంధీ సెంటినరీ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూపులుగా మాత్రమే పోటీలు ఉంటాయన్నారు. 6వ తేదీన సంగీతం పోటీలు(8 మంది విద్యార్థుల గ్రూపు), దృశ్య కళలు గ్రూపు నలుగురు విద్యార్థులకు (చిత్రలేఖనం, పెయింటింగ్, శిల్పకళ, క్రాఫ్ట్), 7వ తేదీన నృత్య పోటీలు 8 మంది విద్యార్థుల గ్రూపు, థియేటర్ పోటీలు (డ్రామా) 10 మంది విద్యార్థుల గ్రూపు ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి వసతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం లేదన్నారు. సొంత ఖర్చులతో పాల్గొనాలన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు ప్రయాణ ఖర్చులు విద్యాశాఖ చెల్లిస్తుందన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీపై హర్షం

సంగారెడ్డి టౌన్: పాత్రికేయుల అనుభవ అర్హతను పదేళ్ల నుంచి ఐదేళ్లకు తగ్గిస్తూ అక్రిడిటేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం అంగీకరించడంపై టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నాయకుడు ఫైసల్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం డీపీఆర్ఓ యామినిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీ, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి మేరకు కార్డుల జారీకి అంగీకరించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శేక్ అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలకు విరుద్ధంగా మందుల నిల్వ

అధికారుల పనితీరుపై కేంద్ర బృందం ఆగ్రహం


వివరాలు అడుగుతున్న నేషనల్ హెల్త్‌మిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి శ్రద్ధ తదితరులు

సంగారెడ్డి టౌన్: ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఇరుకు గదిలో ఇతర వస్తువుల మధ్య మందులు నిల్వ చేయడంతో దెబ్బతినే ప్రమాదం ఉందని నేషనల్ హెల్త్‌మిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి శ్రద్ధ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాక్సిన్‌ను నిల్వ ఉంచేందుకు మరో గదిని కేటాయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సరళకుమారికి సూచించారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ బృందం సభ్యులు మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని మార్క్స్‌నగర్ అర్బన్ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది ఉద్యోగంలో చేరిన సమయంలో వారు తీసుకున్న శిక్షణ వివరాలు, రోజు వారి విధులు, గర్భిణులకు కల్పిస్తున్న అవగాహన వివరాలు, కాన్పులు, జనాభా, అర్బన్ పీహెచ్‌సీకి విడుదలైన నిధులు, ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో మందులను పరిశీలించారు. ఇమ్యూనైజేషన్ ప్లానింగ్ జాబితాను ఎందుకు రాసి ఉంచలేదని అర్బన్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్, ఇమ్యూనైజేషన్ అధికారి సరళకుమారి, డీఎంఅండ్‌హెచ్ఓ మోజీరాం రాథోడ్‌ను ప్రశ్నించారు. వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ వర్కర్లు మాత్రమే సేవలు అందిస్తున్నారని కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఇందిరాకాలనీ పరిధిలోని అర్బన్ పీహెచ్‌సీని తనిఖీ చేయనున్నట్లు కేంద్రబృందం సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్‌యూహెచ్ఎం కేంద్ర ప్రభుత్వ సమన్వయ కర్త శిల్పి, ఎన్‌హెచ్ఎం రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ సందేశ్, తెలంగాణ ఎన్‌హెచ్ఎం ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రకాశ్, హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిద్ధార్థ పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి


ధర్నా చేస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): కల్లు గీత కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఆసరా పథకం పెన్షన్ ఉంటే ఎక్స్‌గ్రేషియా వర్తించదని 164 జీఓ విడుదల చేయడం బాధాకరమన్నారు. ఈ నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తి చేస్తూ గుర్తింపు కార్డు ఉండి 50 సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే ఆసరా పెన్షన్ ఇస్తున్నారన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులైన వారికి రూ.5 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ.10 వేలు ఇస్తామని ప్రకటించినా... అనేక నిబంధనలు పెట్టడం తో కార్మికులకు అన్యాయం జరుగుతోందన్నారు. నూతన కల్లు విధానంపై జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈత, తాటిచెట్లు నరికిన భూ యాజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. అందరికీ కొత్త జిల్లా పేరుతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రాగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యాదగౌడ్, వెంకటేశంగౌడ్, రామాగౌడ్, చెన్నగౌడ్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

మొదటిసారి పొంగిపొర్లిన నారింజ

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నీట మునిగిన పంటలు



కోహీర్(జహీరాబాద్): మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. 50.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వాగులు, వంకలు వరద నీటితో పొంగి ప్రవహించాయి. మండలంలో ప్రసిద్ధి చెందిన నారింజవాగు ఈ వర్షాకాలం సీజన్‌లో మొదటిసారి పొంగి ప్రవహించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పెసర, మినుము, పత్తి, మొక్కజొన్న తదితర పంట పొలాలు నీట మునిగాయి. పెసర, మినుము పంటలకు కొంత మెర నష్టం వాటిల్లింది. వెనువెంటనే వర్షాలు కురిసి పొలాల్లో నీరు తగ్గకపోతే మిగతా పంటలు కూడా పాడవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు భారీ వర్షాలు కురవలేదు. చెరువులు నిండలేదు. బావులు, బోర్లలో కొత్త నీరు రాలేదు సరికదా తరిగిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని భారీ వర్షాలు కురిస్తేనే మునుముందు తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొంటున్నారు.

‘ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం’

సంగారెడ్డి టౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాల రాస్తోందని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వై.శివప్రసాద్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక ఐబీ అతిథి గృహంలో వివిధ ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో కలిసి నిరసన కార్యక్రమం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. శివప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 30న రెవెన్యూ ఉద్యోగులందరూ మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలపాలన్నారు. టీఎన్‌జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్, టీఎన్‌జీఓ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సుశీల్‌బాబు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సంగారెడ్డి రెవెన్యూ డివిజన్ కార్యదర్శి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మానవతారాయ్


అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: డీఎస్సీ ప్రకటించకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువత ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ పేర్కొన్నారు. డీఎస్సీని ప్రభుత్వం వేయడంలేదనే బెంగతో భోజనం మానివేసి అనారోగ్యం పాలై మరణించిన రామకృష్ణ కుటుంబ సభ్యులను నారాయణఖేడ్‌లోని నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీ సంజీవరెడ్డితో కలిసి ఆయన పరామర్శించారు. అంతకుముందు అంబేద్కర్, రాజీవ్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ రామకృష్ణ మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. బీఈడీ పూర్తి చేసిన అతని సోదరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అనంతరం మృతుడు రామకృష్ణ నివాసం నుంచే డీఎస్సీ వేయాలనే డిమాండ్‌తో ఓయూ వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపీపీ సంజీవరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీని కొత్త జిల్లాల ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతుడు రామకృష్ణ కుటుంబ సభ్యులకు ఎంపీపీ సంజీవరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఇస్తారి మహేశ్వరామ్, కాంగ్రెస్ నాయకులు భోజిరెడ్డి, నర్సింహారెడ్డి, వినోద్‌పాటిల్, నరేష్‌యాదవ్, శంకర్ ముదిరాజ్, దారం శంకర్, ప్రభాకర్‌రెడ్డి, సీటీయూ నాయకులు చిరంజీవి, కేవీపీఎస్ నాయకులు నర్సింహులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుమార్, డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు శివానందస్వామి పాల్గొన్నారు.

ప్రాజెక్టు రివ్యూ



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.





చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.

అధికార్ల బాగోతం

ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం

ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్‌ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్ల పై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.

❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.

రైతులకు వివరిస్తాం



పాలిటెక్నిక్ కోర్సులో నేర్చుకున్న వ్యవసాయ విషయాలను రైతులకు వివరిస్తాం. ఇష్టపడి ఈ కోర్సులో జాయిన్ అయ్యా. వ్యవసాయ రంగానికి, రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ కోర్సును ఇంటర్‌తో సమానంగా చూడాలి.
– హరిణి, విద్యార్థిని



వ్యవసాయ క్షేత్రంలో కలుపుమొక్కలు తొలగిస్తున్న విద్యార్థినులు

అక్షర సేద్యం

- క్షేత్రస్థాయిలో సాగు పద్ధతులు తెలుసుకుంటున్న విద్యార్థినులు
- ప్రత్యేకత చాటుకుంటున్న అందోలు వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ
- 58 మంది విద్యార్థినులు.. ఆరు ఎకరాల్లో వ్యవసాయం

జోగిపేట(అందోలు):

వారంతా పొలంబడిలో అక్షర సేద్యం చేస్తున్నారు. తరగతి గదుల్లో తెలుసుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. వ్యవసాయాన్ని పండగ చేసుకోవడానికి అడుగులు వేస్తున్నారు అందోలు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు.

అందోలు గ్రామంలో వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ 2011వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. పదో తరగతిలో 9.5 నుంచి 10.0 జేపీఏ వచ్చిన గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. రెండేళ్లు ఉండే ఈ కోర్సులో ప్రస్తుతం 58 మంది చదువుతున్నారు. సంగుపేట గ్రామం వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రంలో వీరంతా సేద్యం చేస్తున్నారు. గ్రామీణ రైతులు ఏ విధంగా పొలం పనులు చేస్తారో? వీరు కూడా వ్యవసాయ పరిశోధనా క్షేత్రాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నారు. విత్తనాలు చల్లడం నుంచి మందుల వినియోగం, కలుపు మొక్కల తొలగింపుతో పాటు దిగుబడికి అవసరమైన విషయాలు తెలుసుకుంటున్నారు.



మెకానికల్ వీడర్ యంత్రాన్ని నడుపుతున్న విద్యార్థినులు

ప్రతిరోజూ ఫీల్డ్ వర్క్

వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సులో భాగంగా ప్రథమ సంవత్సరం అగ్రానమీ, బ్రీడింగ్, సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, అగ్రి ఇంజినీరింగ్, హార్టికల్చర్, వ్యవసాయ విస్తరణ.. ద్వితీయ సంవత్సరంలో ప్యాంప్, ల్యాండ్ సర్వేయింగ్, క్రాప్ ప్రొడక్షన్, పాథాలజీ ఉంటాయి. వీటిపై ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తరగతులు, మధ్యాహ్న భోజనం తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్ వర్క్ ఉంటుంది. వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులకు అగ్రిసెట్ నిర్వహిస్తారు. ఇందులోని 25 శాతం విద్యార్థినులకు ఏజీ బీఎస్సీలో చదివే అవకాశం కల్పిస్తారు.



వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు



అందోలు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులు

వ్యవసాయ పరిజ్ఞానం



గ్రామీణ ప్రాంతాల్లోని 65 శాతం నిరక్షరాస్యులైన రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ పాలిటెక్నిక్ కోర్సుని ఏర్పాటైంది. ఇందులో విద్యార్థినులకు పంట గురించి తెలియజేయడమే కాకుండా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక యాంత్రిక విషయాలను ప్రయోగాత్మకంగా వివరిస్తాం. వివిధ పంటలు, చీడపీడల నివారణ చర్యలు, అధిక దిగుబడులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై థియరీ, ప్రాక్టికల్ ద్వారా బోధిస్తాం. మంచి వ్యవసాయ విజ్ఞానాన్ని అందించి దేశాభివృద్ధికి పాటుపడేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రస్తుతం నాలుగు ఎకరాల్లో కంది, రెండు ఎకరాల్లో మొక్కజొన్న పండిస్తున్నాం.
– సుకృత్, ప్రిన్సిపాల్, మహిళా పాలిటెక్నిక్ అందోలు.


శాస్త్రీయ పద్ధతులు



పాలిటెక్నిక్ కోర్సులో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు తెలుసుకుంటున్నాం. అధిక దిగుబడులు, పంటల పరిస్థితులపై శాస్త్రవేత్తలు థియరీ, ప్రాక్టికల్స్ వివరిస్తున్నారు. చదువుకుంటూనే పొలాల్లో పనిచేయడం కొత్తగా ఉంది.
– ప్రీతి, విద్యార్థిని

సైరా షాదుల్లా..





- గుర్రపు స్వారీపై సిద్దిపేట యూత్‌లో క్రేజ్
- రైడింగ్ కోసం గంటకు రూ.3 వేల అద్దె
- 70 ఏళ్లుగా షాదుల్లా కుటుంబానికి ఇదే ఆధారం

వివాహ వేడుకల్లో బరాత్ ఊరేగింపు.. రాజకీయ పార్టీల విజయోత్సవ ర్యాలీలు.. సినిమా షూటింగుల్లో గుర్రాలకు ప్రత్యేక స్థానం ఉంది. అంతేకాదు చాలామంది సరదాగా కాసేపు గుర్రం ఎక్కి తమ రాజసం చూపించాలని తహతహలాడుతుంటారు. ఈ అవకాశం సిద్దిపేట ప్రాంతవాసులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉంది. రూ.3 వేలు చెల్లిస్తే గంటపాటు గుర్రంపై ఎంచక్కా స్వారీ చేయవచ్చు. తమ పూర్వీకులకు గుర్రాలు పెంచే అలవాటు ఉందని.. ఇప్పుడిదే తమకు జీవనోపాధి అయ్యిందని కొందరు చెబుతున్నారు. గుర్రాలను అద్దెకిస్తున్న షాదుల్లా కుటుంబంపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

సిద్దిపేటజోన్:

తన పూర్వీకులు గుర్రాలు పెంచిన ఆచారాన్ని సిద్దిపేట పట్టణానికి చెందిన షాదుల్లా 30 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. వాటిని అద్దెకిస్తూ సంపాదిస్తున్నారు. అప్పటికే 40 ఏళ్ల పాటు సిద్దిపేట పరిసరా ప్రాంతాల్లో షాదుల్లా పూర్వీకులు గుర్రాలను వివిధ కార్యక్రమాలకు అద్దెకిచ్చేవారు. గతంలో గుర్రపు బగ్గీల ద్వారా ప్రజలను సిద్దిపేట నుంచి సుదూర ప్రాంతాలకు చేరవేస్తూ తమ కుటుంబాలను పోషించుకునేవారు. కాలక్రమేణా రిక్షాలు, ఆటోలు, కార్లు రావడంతో గుర్రపు బగ్గీలు కనుమరుగయ్యాయి. ఐదు దశాబ్దాల పాటు గుర్రాలపై వచ్చే ఆదాయంతో జీవనం సాగించిన ఆ కుటుంబానికి గుర్రాలే ప్రధాన ఆదాయ వనరు.

కొత్త ట్రెండ్‌కు నాంది

ప్రయాణికులను చేరవేసే గుర్రపు బగ్గీలకు ఆదరణ కరువవడంతో షాదుల్లా కుటుంబం కొత్త పంథా ఎంచుకుంది. ఈక్రమంలో రెండు దశాబ్దాలుగా సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో జరిగే వివాహాల్లో భాగంగా నిర్వహించే బరాత్ ఊరేగింపునకు గుర్రాలు అద్దెకిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం గంట, రాత్రి గంటకు రూ.3 వేలు వసూలు చేస్తారు. మరోవైపు హార్స్ రైడింగ్‌పై మక్కువ చూపుతున్న యువతకు 20 ఏళ్లుగా గుర్రాలను అద్దెకిస్తున్నారు షాదుల్లా.

ప్రతిరోజూ రూ.200 ఖర్చు

గుర్రాలను అద్దెకిస్తున్న షాదుల్లా వాటి నిర్వహణ, పర్యవేక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతిరోజు శనగలు, పూటిపుసలను గుర్రాలకు ఆహారంగా అందిస్తున్నారు. వీటికోసం నిత్యం రూ.200లు ఖర్చు చేస్తారు. తన వద్ద ప్రస్తుతం ఉన్న 18 గుర్రాల ఆలనాపాలనను తన కుటుంబంలోని ముగ్గురు సభ్యులకు అప్పగించారు.



మా తాతలదీ ఇదే పని



మా తాత, తండ్రితో పాటు నా వరకు గుర్రాల పెంపకమే మాకు ఆధారం. 70 ఏళ్లుగా ఇదే మాకు ఆదాయవనరు. బగ్గీలకు మా తాత గుర్రాలు కట్టేవాడు. ప్రస్తుతం గుర్రపు బగ్గీల వాడకం తగ్గింది. కేవలం బరాత్, సినిమా షూటింగ్‌లు, హార్స్ రైడింగ్‌కు గుర్రాలను అద్దెకిస్తున్నా. వాటి సాకాలంటే కొంచం కష్టంగానే ఉంది. ఎప్పుడు గిరాకీ ఉంటుందో తెలియదు. పెళ్లిళ్లు జరిగినప్పుడు మాత్రం డిమాండ్ ఉంటుంది. సినిమా షూటింగ్‌లకు గతంలో చాలామంది తీసుకెళ్లేవారు. ఇప్పుడు సినిమాల్లోనూ గుర్రపు స్వారీల సీన్స్ తక్కువయ్యాయి. – షాదుల్లా, యజమాని

గుర్రం స్వారీ కోరిక తీరింది



గుర్రంపై స్వారీ చేయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉంది. మా అన్న పెళ్లిలో కొద్దిసేపు గుర్రం స్వారీ చేశా. ముఖ్యంగా మా ఇళ్లల్లో పెళ్లి కొడుకు గుర్రంపై రావడం ఆనవాయితీ. సిద్దిపేటలో గుర్రాలు అద్దెకిస్తున్నారని తెలుసుకున్నా. రెండు గంటలు అద్దెకు తీసుకొని.. గుర్రంపై వెళ్తుంటే మస్తు మజా వచ్చింది. – సయ్యద్

ఆదర్శ హెచ్‌ఎం

'ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి.. సంక్షేమ పథకాలు పొందండి' అంటూ బడిబాట కార్యక్రమంలో ఊరూరా తిరుగుతూ అవగాహన కల్పించే ఉపాధ్యాయులు.. తమ పిల్లలను మాత్రం ప్రైవేటు బడులకు పంపిస్తుంటారు. కానీ, తాను పనిచేసే పాఠశాలలోనే తన కుమారుడిని చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు టేక్మాల్ మండలంలోని శేరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య. అంతేకాదు వినూత్న కార్యక్రమాలతో విద్యాభోదన చేయడమే కాకుండా.. పాఠశాలను హరితహారంలా మార్చారు.

- వినూత్న కార్యక్రమాలతో విద్యాబోధనకు శ్రీకారం
- స్వచ్ఛతకు మారుపేరు శేరిపల్లి పాఠశాల
- విరివిగా మొక్కలు నాటిన విద్యార్థులు



పచ్చని చెట్ల మధ్య శేరిపల్లి పాఠశాల

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండలంలోని ఎలకుర్తి మధిర గ్రామం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతుల్లో 94 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 1, 2 తరగతులు ఇంగ్లిష్ మీడియంలో కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, పాఠశాల హెచ్‌ఎం.. వినూత్న పద్ధతుల్లో విద్యాబోధనకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంపొందేలా గోడలపై రంగురంగుల చార్టులతో అక్షరమాలు, ఎక్కాలు, ఆరోగ్య సూత్రాలు, స్వతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు, ప్రేరణాత్మకమైన వాక్యాలు, ఫ్లకార్డులు, పాఠ్యాంశాల చార్టులతో విద్యాభోదన చేపడుతున్నారు. పాఠశాలలో నిజాయితీ పెట్టె, పోస్టాఫీస్, ఫిర్యాదులు.. సలహాల డబ్బాలు ఏర్పాటు చేశారు. ప్రార్థనా సమయంలో న్యూస్ పేపర్ చదివించడం, నీతి వాక్యాలను తెలియజేస్తున్నారు. మెనూ పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు హాజరుకాని పక్షంలో ఉపాధ్యాయులే వాళ్ల ఇళ్లకు వెళ్లి తీసుకొస్తుంటారు.

ఆహ్లాదకర వాతావరణం

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను విద్యార్థులు శుభ్రంగా ఉంచుతున్నారు. ఆవరణలో పూల మొక్కలు, స్వాగత తోరణంగా చెట్లు పెంచుతున్నారు. ప్రతి విద్యార్థి ఓ మొక్కను దత్తత తీసుకొని.. వాటిని సంరక్షిస్తున్నారు.

తన వెంటనే తన కుమారుడు

హెచ్‌ఎం దుర్గయ్య తన కుమారుడిని తానూ పనిచేస్తున్న పాఠశాలలో చదివిస్తున్నారు. దీంతో గ్రామస్తులు సైతం తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలకే పంపిస్తున్నారు. ఈక్రమంలో విద్యార్థుల హాజరుశాతం పెరుగుతోంది. ఎస్‌ఎంసీ సమావేశాలు నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.



కుమారుడిని స్కూల్‌కి తీసుకొస్తున్న హెచ్‌ఎం



మొక్కలకు నీళ్లు పోస్తున్న విద్యార్థులు

మొక్కలకు నీళ్లు పోస్తాం



మాకు మొక్కలు దత్తత ఇచ్చారు. వాటిని మేమే కాపాడాలని చెప్పారు. ప్రతిరోజు మొక్కలకు నీళ్లు పోస్తున్నాం. మొక్కలు బాగా పెరిగాయి. ఆటలు కూడా ఆడిస్తున్నారు. టీచర్లు చక్కగా పాఠాలు చెబుతున్నారు. – వెంకటేశ్

అర్థమయ్యే రీతిలో..



విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తున్నాం. పాఠ్యాంశాలలో ఉన్న కృత్యాలను విద్యార్థులతో ప్రాక్టికల్ రూపంలో చేయిస్తున్నాం. వారితోనే చార్టులను తయారు చేయిస్తున్నాం. దీంతో వారు చాలా ఉత్సాహంగా చదువుకుంటున్నారు. – సురేశ్, విద్యావలంటీర్

సమష్టి కృషి..



ఉపాధ్యాయుల సమష్టి కృషితో పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం. మనం ఆచరించి.. ఇతరులను ఆచరించాలని చెప్పడమే నా ఉద్దేశం. అందుకే నా కుమారుడిని ఇదే స్కూల్‌లో జాయిన్ చేశా. అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వృద్ధిలోకి రావాలన్నే నా కోరిక. – దుర్గయ్య, పాఠశాల హెచ్‌ఎం




తరగతి గదిలో విద్యార్థులు

రెపరెపలాడంగ..

అక్కన్నపేట(హుస్నాబాద్):

హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి(ఆగస్టు 29) సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు, కవి–రచయిత, తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మల్లేశం 'సాక్షి'తో మాట్లాడారు. తాను క్రీడా పతాక గేయం రాశానని, ఈ గేయంపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎగురుతుంది ఎగురుతోంది క్రీడాపతాకం
రెపరెపమని వినువీధిలో విశ్వవ్యాప్తమై..
– "ఎగురు"

సమైక్యత, సమభావం, సహకారం అందించే
ఆటలు మానవజాతి కీర్తి కిరీటాలు..
శారీరక, మానసిక వికాసానికి ముల్లెలు
ప్రేమాన్విత స్వేచ్ఛా సుగంధం పంచే మల్లెలు..
– "ఎగురు"

ఆలసటే రాదు ఆటలన్నీ ఆడినా
గొంతు మూగపోదు.. పాటలెన్ని పాడినా
ఆత్మీయంగా కలిసి అరమరికలు లేకుండా
ఐకమత్యమును చాటే క్రీడల సందడి వేళ..
– "ఎగురు"

గెలుపు, ఓటమి జీవితమును తెలుపు
నిరాశ, నిస్పృహలకు చోటివ్వకు ఏనాడు
నేడు ఓడినా.. రేపున్నది నీ భవిత
ఆత్మవిశ్వాసమే ఆయుధముగ మలుచుకో..
– "ఎగురు"

శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం
దారుఢ్య దేహము మన భారతదేశం
ప్రతిభ ఉండి కూడా పల్లెల్లో మరుగుపడిన
క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించగా..
– "ఎగురు"

ఆట, పాట, చదువు, మాట చక్కంగా నేర్వాలి
నేటి బాలలంతా క్రీడల్లో రాణించాలి
భావితరం కొరకు బంగారు బాట వేయగా
అవనికే భారతదేశం తలమానికమవ్వగా..
– "ఎగురు"



– వడ్డేపల్లి మల్లేశం, కవి–రచయిత

హరితహారంలో ఏడో స్థానం

- అందరూ మొక్కలు నాటాలి
- రాష్ట్రంలోనే ప్రథమంగా నిలవాలి
- కలెక్టర్ భారతీహోళికేరి పిలుపు

చిలప్‌చెడ్(నర్సాపూర్): హరితహారంలో జిల్లా ఏడవ స్థానంలో ఉందని కలెక్టర్ భారతీహోళికేరి తెలిపారు. జాతీయస్థాయిలో 180వస్థానంలో ఉంద న్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేం దుకు కృషి చేయాల న్నారు. చిలప్‌చెడ్ మండలంలోని చండూరు, శీలంపల్లి గ్రామాల్లో మంగళవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో మొక్కలను నాటాలని సూచించారు. చిలప్‌చెడ్ మండలంలో 4.72లక్షల మొక్కలను నాటాల్సి ఉండగా, ఇప్పటి వరకు నాలుగు లక్షల వరకు నాటారన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండలం హరిత హారంలో ప్రథమ స్థానంలో ఉందని, మరిన్ని మొక్కలను నాటే విధంగా చైతన్యవంతం కావాలని సూచించారు. వ్యక్తి గత మరుగుదొడ్లను ప్రతి ఒక్క రు నిర్మించుకోవాల న్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నార న్నారు. సీఎం చేపట్టిన పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు. ఆయా పథకాలను ప్రజలు సద్విని యో గం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మండల ప్రత్యేకాధికారి రత్నాకర్, ఎంపీడీఓ సత్యనారాయణ, తహశీల్దార్ సాదత్, ఎంపీపీ పద్మ, నాయకులు రామాగౌడ్, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ముకుం దరెడ్డి, దర్మారెడ్డి, విశ్వంభర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భారతీ హోళికేరి

ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.6.61 కోట్లు మంజూరు

మెదక్‌జోన్: ప్రభుత్వం 2017–2018 సంవత్సరానికిగాను ఎస్టీ కార్పొరే షన్‌కు రూ. 6.61 కోట్లు మంజూరు చేసిందని ఎస్టీ కార్పొరేషన్ జిల్లా అధికారి కోటాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓలు, సంబంధిత బ్యాంకుల అధికారుల సమక్షంలో జిల్లాలో 385 మంది లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి రుణాలు అందజేస్తామని చెప్పారు. సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసు కోవాలని సూచించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మధ్యాహ్న భోజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సమ్మ

హవేళిఘణాపూర్(మెదక్): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని మధ్యాహ్న భోజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణం లోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత విద్యా సంవత్సరం మార్చి, ఏప్రిల్‌తో పాటు ఈ విద్యా సంవత్సరం జూన్, జూలై మాసా లకు చెందిన బిల్లులు ఇంతవరకు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు, బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే రెగ్యులర్‌గా బిల్లులు, వేతనాలు రావడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మధ్యాహ్న కార్మికుల వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు.

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామ్‌చరణ్‌యాదవ్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామ్‌చరణ్‌యాదవ్

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభు త్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చోళ రామ్ చరణ్‌యాదవ్ అన్నారు. మంగళవారం పేటలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు విమోచన దినోత్సవాన్ని అధికారింగా నిర్వహిస్తామని పేర్కొందని, ఇచ్చిన మాటకు కట్టుబడాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చారిత్రక కట్టడమైన పేట గడికోటకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. బీజేపీ ఆధ్వర్యంలో బూత్‌స్థాయిలో విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు భిక్షపతి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలి

టీబీఈఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పెంట్యానాయక్

నర్సాపూర్‌రూరల్: రాష్ట్ర ప్రభు త్వం త్వరలో చేపట్టబోయే లక్ష ఉద్యోగాల భర్తీలో జనాభా ప్రాతిపదికన గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెంట్యానాయక్, నర్సాపూర్ డివిజన ప్రధాన కార్యదర్శి జి.రాంచెందర్‌నాయక్ కోరారు. ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్, గిరిజన ఉద్యోగుల సమస్యలు, సీపీఎస్ రద్దును కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టే నిరసకు సంబంధించి టీబీఈఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్ మండల విద్యాధికారి జెమినికుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ప్రభుత ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయలని డిమాండ్ చేశారు. 342 జీఓ ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువుల చదువుకోవడానికి విరు ద్ధంగా ఉన్న 26559 మెమోను రద్దు చేయాల న్నారు. మెదక్ జిల్లాలో గిరిజన యూనివ ర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్ర మంలో ఆ సంఘం ఉద్యోగులు లాలు, ఎల్.శ్రీనివాస్, ఎల్‌కే చందర్, చెన్న, రాజు, గణేష్, దన్ను తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఎరుకల కులస్తులకు జీవనోపాధి చూపాలి



చేగుంటలో మాట్లాడుతున్న లక్ష్మణ్ తదితరులు

చేగుంట(తూప్రాన్): ఎరుకల కులస్తులకు ప్రభుత్వం జీవనోపాధి చూపాలని ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చేగుంటలోనాయన విలేకరులతో మాట్లాడుతూ ఎరుకల కుల స్తులు కేవలం తట్టలు, బుట్టలు అల్లుకొని జీవనం సాగిస్తుండగా ప్లాస్టిక్ వస్తువులు మార్కెట్‌లోకి రావడంతో ఉపాధి పోయిందన్నారు. పందుల పెంపకాన్ని అధికారులు మెదడువాపు పేరుతో నిలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎరుకల కులస్తులను పట్టించు కోవడం లేదన్నారు. ప్రభుత్వం సీమ పందులను ఉచితంగా ఇప్పించాలని కోరారు. సమావేశంలో రాములు, భిక్షపతి, యాదయ్య, రాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

యువకులు అన్ని రంగాల్లో రాణించాలి

యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్

టేక్మాల్(మెదక్): యువకులు అన్ని రంగాల్లో రాణించాలని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన టేక్మాల్ ఎంపీపీ సమావేశ మందిరంలో యువజన సంఘాల మండల అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు సమాజ సేవలో ముందుడాలన్నారు. యువజన సంఘాల బలోపేతానికి కృషి చేయా లని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమన్వయ కర్త గాల్ రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ చైర్మన్ వెంకటేశం, నాయకులు సంగమేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా నరేందర్

యువజన సంఘాల మండల అధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యద ర్శిగా కుమార్, ఉపాధ్యక్షులుగా ఇర్షద్, మాణిక్యం, సహాయ కార్యద ర్శిగా నర్సింలు, కోశాధికారిగా శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ప్రశాంత్, మండల ఆర్గనైజర్‌గా యాదయ్య, సంగయ్య, టేక్మాల్ టౌన్ అధ్యక్షుడిగా మజహర్, సలహాదారుగా ఏ.పాపయ్య, అందోల్ నియో జకవర్గ కన్వీనర్‌గా కె.సంగమేశ్వర్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.

వ్యాక్సినేషన్ 61శాతం పూర్తి

శివ్వంపేట(నర్సాపూర్): రుబెల్లా, తట్టు వ్యాధి నిరోధక టీకాలు వేయడం 61 శాతం పూర్తయిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగ ళవారం శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పదిహేను సంవత్సరాల లోపు పిల్లలు 2.2 లక్షల మంది ఉన్నార న్నారు. ఇప్పటి వరకు లక్షా 22 వేల మందికి టీకాలు వేశామన్నారు. మిగితా వారందరికీ వచ్చే నెల 25వ తేదీలోగా పూర్తి చేస్తామన్నారు. శివ్వంపేట పీహె చ్‌సీ 24 గంటల పాటు ప్రజలకు అందు బాటులో ఉండేందుకు ఉన్నతాధికారు లకు నివేదించనున్నట్లు చెప్పారు. ప్రైవే టుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులతో చికిత్సలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటుస్తున్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది సమన్వ యంతో పని చేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. విధుల్లో నిర్ల క్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. శివ్వంపేట పీహెచ్‌సీ పాత భవనం శిథిలావస్థకు చేరినందున దాన్ని కూల్చివేసేందుకు జిల్లా కలెక్టర్ అను మతి తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో డీఐ నవీన్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ రమేష్, వైద్యురాలు స్వర్ణలత, సిబ్బంది దిగంబర్, ప్రభు, ఆరోగ్యమిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేట పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎం అండ్ హెచ్ఓ

జై బోలో మట్టి గణపతికీ..

- 16 అడుగుల భారీ వినాయకుడు
- శివాజీ రథసారథిగా సింహాల రథంపై వినాయకుడు

ప్రశాంత్ నగర్(సిద్దిపేట): వినాయక నవ రాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలో అనేక మండపాలను ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం ప్రజలు ఎక్కువగా మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించారు. పట్టణంలోని పారుపల్లి వీధులో కాణిపాక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు. 2004 నుంచి వివిధ రకాల గణపతులను యూత్ సభ్యులు ప్రతిష్ఠిస్తున్నారు. ప్రతి రోజూ వినాయకుడి మండపం వద్ద కోలాటం, భజనలతో సందడిగా మారుతోంది. మట్టి వినాయకుడికి సిం హాల రథసారథిగా శివాజీ ఉన్నారు. శివపార్వతుల సమేతంగా వినాయకుడు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. వివిధ పద్ధతుల్లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్నారు.


మట్టి వినాయకుడి విగ్రహం

మొదటి రోజు
వినాయక ప్రతిష్ఠాపనతో పాటు మొదటి పూజ నిర్వహించారు

రెండో రోజు
లక్ష్మీదేవికి వినాయకుని సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

మూడో రోజు
లక్షగరకార్చన పూజ చేశారు

నాలుగో రోజు
తులసీ పూజలు చేశారు

ఐదో రోజు
స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్లతో పూజ నిర్వహించారు

ఆరో రోజు
వినాయకుడితో పాటు సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తారు

ఏడో రోజు
స్వామి వారికి దీపోత్సవ పూజ నిర్వహిస్తారు

ఎనిమిదో రోజు
స్వామివారికి కుంకుమ పూజోత్సవం నిర్వహిస్తారు

తొమ్మిదో రోజు
స్వామివారికి అన్న పూజ కార్యక్రమం ఉంటుంది. అనంతరం అన్నదానం చేస్తారు

పదో రోజు
ఉట్టి కొట్టే కార్యక్రమం

పదకొండో రోజు
108 రకాల తీర్థప్రసాదా లతో స్వామివారికి పూజ చేస్తారు. అనంతరం నిమజ్జనం కార్యక్రమం ఉం టుంది. కార్యక్రమంలో గుర్రం రాజు, భాను, నగేష్, ప్రమోద్, పవన్, క్రాంతి, భరత్, విశ్లేష్, భరత్‌ద్వాజ్, భానుప్రసాద్, విజయ్, సాయి కృష్ణ, సాయిరాం, నిఖిల్, శరథ్, నవీన్, విజయ్‌చారి, స్వరూప్, శుభం, అమర్, సాయి తదితరులు స్వామివారి సేవలో ఉంటున్నారు.

తాగునీటి సమస్యపై స్పందించిన అధికారి

ఆకునూరులో పర్యటించిన మిషన్ భగీరథ పథకం అధికారులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

చేర్యాల(సిద్దిపేట): 'మిషన్ భగీరథ'తో కష్టాలు అనే శీర్షికన మంగళవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆకునూరు గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. డీపీఓ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ప్రాజెక్టు మేనేజర్ శ్రీని వాస్, ఎన్‌సీసీ ఏఈ నాగేశ్వర్‌రావు, గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాస్ గ్రామంలోకి వెళ్లి నీటి సమస్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సరఫరాలో చిన్న చిన్న సమస్యలు ఉన్నది వాస్తవమే అన్నారు. వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

1న పెన్షన్ విద్రోహదినంగా పాటిద్దాం

టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం


సామూహిక సెలవులపత్రం అందజేత

తొగుట(తొగుట): సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిద్దామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆ రోజు సామూహిక సెలవులు ప్రకటించాలని టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రామచంద్రం అన్నారు. ఏటిగడ్డ కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సామూహిక సెలవుల పత్రాన్ని ప్రధానోపాధ్యాయడు రాజిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మెరుగైన వైద్యం అందించాలి

బెజ్జంకి(సిద్దిపేట): జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రూపేష్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆస్పత్రుల సందర్శన కరపత్రాలను బెజ్జంకిలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. వైద్య పరీక్షలకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంగెం మధు, రాకేష్, రమేష్, అంజి, శ్రీనివాస్, రాజయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ.. నిరసన


బతుకమ్మ ఆడుతున్న సెర్ప్ ఉద్యోగులు

సిద్దిపేట టౌన్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల సమాఖ్యలో 12 సంవత్సరాలుగా పని చేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ సెర్ప్–హెచ్ఆర్ కోసం 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ఉద్యోగులందరూ కలిసి సీఈవోను తమ సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. శారద, స్వప్న, కవిత, స్వాతి, భాగ్యలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

451వ రోజుకు చేరిన వేములఘాట్ దీక్షలు


దీక్షలో కూర్చున్న వేములఘాట్‌వాసులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించి ని ర్మించాలని డిమాండ్ చేస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 451వ రోజుకు చేరా యి. మంగళవారం దీక్షలో అడియాల కరుణాకర్‌రెడ్డి, ఎన్.బి.నర్సింహారెడ్డి, పి.కుమారచారి, ఎన్.సత్యంరెడ్డి, ఎ.రాములు పాల్గొన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యం 50 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు తగ్గించి 14 గ్రామాల ప్రజలను ముంపుబారి నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.

దళితుల భూములకు హద్దులు చూపాలి



సిద్దిపేట టౌన్: దళితులకు పంపిణీ చేసిన భూములకు హద్దులు చూపాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ కోరారు. మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జేసీ పద్మాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ మల్యాల గ్రామంలో 10 మంది దళిత కుటుంబాలకు 37 ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి హద్దులు చూపకపోవడంతో లబ్ధిదారులు సాగు చేసుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జీఓ నంబరు 1 ప్రకారం లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. జేసీని కలిసిన వారులో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా అధ్యక్షుడు ముత్యాల భూపాల్, జిల్లా కార్యదర్శి కోదాది రవి, లబ్ధిదారులు ఉన్నారు.

ధ్యాన్‌చంద్ సేవలు ఎనలేనివి

ఉత్సాహంగా 2కే రన్


రన్‌ను ప్రారంభిస్తున్న జేసీ పద్మాకర్

సిద్దిపేటఎడ్యుకేషన్: జాతీయ క్రీడ హాకీలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వెయ్యి గోల్స్ సాధించిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్‌చందని, ఆయన సేవలు ఎనలేనివని వక్తలు కొనియాడారు. మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మినీ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డి, ఎసీపీ నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పీఈటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమేశ్వర్ మాట్లాడారు. ధ్యాన్‌చంద్ క్రీడాకారుడే కాకుండా గొప్ప దేశభక్తుడని గుర్తు చేశబూరు. క్రీడలతో మామూలు సైనికుడి నుంచి మేజర్‌స్థాయి ఎదిగాడన్నారు. మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. 2కే రన్‌ను జేసీ పద్మాకర్ ప్రారంభించారు. రన్‌లో గెలుపొందిన విద్యార్థులు జయవర్ధన్, విద్యాసాగర్, దినకర్, శివ, రజినీకాంత్, లావణ్య, అనూష, భవాని, రేష్మ, సంధ్యకు కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్ నగదు పారితోషికాన్ని అందించారు. రన్‌లో పాల్గొన్న 35 మందికి గాజులపల్లి నర్సింహారెడ్డి సహకారంతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. పీఈటీల ప్యాకెట్ డైరీని ఆవిష్కరించారు. డీఈఓతో పాటు పలువురు వ్యాయామ ఉపాధాయులును సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సుజాత, జిల్లా అధికారులు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, చరణ్‌దాస్, కౌన్సిలర్ మచ్చవేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం గన్నె రాజిరెడ్డి, పీఆర్టీయూ, తపస్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, రిక్కల రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పరమేశ్వర్, ప్రభు, పీడీలు, పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం

చేర్యాల(సిద్దిపేట); ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం భాస్కర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 53 జీఓ ప్రకారం వృత్తిపనిలో భాగంగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందినా... శాశ్వత అంగవైకల్యం పొందిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షలు, తాత్కాలిక వైకల్యం పొందిన వారికి రూ.10 వేల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందన్నారు. పెన్షన్ తీసుకునే గీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియా వర్తించదనడం బాధాకరమన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌడ సంఘం ప్రతినిధులు కోల సత్తయ్య, శ్రీనివాస్, భిక్షపతి, కనకయ్య, నరేష్, నర్సింహులు, దినేష్ పాల్గొన్నారు.

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

పూర్తికావస్తున్న భగీరథ పనులు

సిద్దిపేట రూరల్: మండలంలోని నారాయణ రావుపేటలో మంగళవారం మిషన్ భగీరథ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగభూషణం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 134 గ్రామాల్లో రూ. 76.76 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. 134 గ్రామాల్లో 534 కిలోమీటర్ల పైప్‌లైనుకు గాను 420 కిలోమీటర్లు పూర్తైందని తెలిపారు. నియోజకవర్గంలో 42 వేల365 నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 90 గ్రామాల్లో పైప్‌లైన్ ఫ్లో కంట్రోల్ వాల్ ద్వారా నీటిని అందిస్తున్నట్లు తెలిపా రు.

పార్టీ బలోపేతానికి కృషి

నంగునూరు(సిద్దిపేట): వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాజగోపాల్‌పేట, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, దర్గపల్లిల్లో బూత్‌కమిటీ సమావేశాలు నిర్వహించారు. మండలాధ్యక్షుడు తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నరోత్తంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి, భాస్కర్, మహిపాల్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ కార్డుల పంపిణీ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని పెద్దకోడూరు గ్రామంలో మంగళవారం ఉపాధిహామీ కూలీలకు జాబ్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జాఫర్‌ఖాన్ మాట్లాడుతూ నిరుపేదలకు ఉపాధిహామీ పథకం వరం లాంటిదన్నారు. సర్పంచ్ సునీత, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఏపీఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్‌డే..



పేరు : సాత్విక్
పుట్టిన తేదీ : 30-08-2015
అమ్మ, నాన్న : పరశురాములు, వైష్ణవి
సెల్ : 9959859187



సిద్దిపేటకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జి

సిద్దిపేటజోన్: పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మంత్రి హరీశ్‌రావు సలహామేరకు ఏర్పాటు చేయనున్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు మంగళవారం సిద్దిపేటకు వచ్చాయి. వాటిని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు పరిశీలించారు.

'ప్రభుత్వంపై విమర్శలు తగవు'

చిన్నకోడూరు(సిద్దిపేట): పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ మండలాధ్యక్షుడు ములకల కనకరాజు, పీఏసీఎస్ చైర్మన్ కీసరి పాపయ్య, మాజీ ఎంపీపీ రామచంద్రంతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో తమ ఉనికికే ప్రమాదముందని అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టులు పూర్తయితే బీడు భూముల్లో బంగారం పండుతుందన్నారు.

ఉనికికోసమే విమర్శలు...

సిద్దిపేటఅర్బన్: ప్రభుత్వ పథకాలకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు చెన్నోజు రాజాచారి విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే అడ్డుకోవడం తగదన్నారు. కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్‌ల ద్వారా కోటి ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. మిషన్ కాకతీయతో పూడుకుపోయిన చెరువులు, కుంటలను అభివృద్ధి పరిచి భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ప్రతిపక్షాలు ఉనికి కోసమే విమర్శలు చేస్తున్నాయని, ప్రజలే సరైన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో కట్ట శ్రీనివాసాచారి, బాలకృష్ణాచారి, నాగరాజుచారి పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

నంగునూరు(సిద్దిపేట): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేసి ఉపాధ్యాయుల సత్తా చాటుదామని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి పిలుపునిచ్చారు. ఐక్యఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినోత్సవం పోస్టర్‌ను మంగళవారం నంగునూరులో ఆవిష్కరించారు. నర్సింలు, సురేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, నరేశ్‌కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, గోవర్ధన్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కోటేశ్ పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పీఆర్టీయూ పోరాటం చేస్తుందని మండల అధ్యక్ష కార్యదర్శులు జె.శ్రీనివాస్‌రెడ్డి, పి.రాజయ్య అన్నారు. సీపీఎస్ రద్దు కోసం జరిగే ఉద్యమాలకు పీఆర్టీయూ పూర్తిస్థాయి మద్దతు తెలుపుతుందన్నారు. సెప్టెంబర్ 1ని పీఆర్టీయూ సభ్యులందరూ సామూహిక సెలవుకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని పోతిరెడ్డిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక వీరభద్ర బుక్ డిపో యజమాని వంగపల్లి వెంకటేశంగుప్తా మంగళవారం స్కూల్ బ్యాగులను అందజేశారు. 1వ, 2వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో బ్యాగులు, స్కేల్లు, డిక్షనరీలను పంపిణీ చేశారు. ఆయన దాతృత్వాన్ని పాఠశాల హెచ్‌ఎం ముస్త్యాల పుష్ప, సర్పంచ్ కొక్కొండ యాదయ్యలు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్‌చారి, మల్లేశం, అజయ్‌కుమార్, ఉగ్రరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కొముురవెల్లి(సిద్దిపేట): టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు రాంపెల్లి అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓ రాములుకు వినతిపత్రం అందించారు. సకల జనుల సమ్మె ఈసీఎల్‌లు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు మండల సమన్వయ సమావేశం నిర్వహించాలని కోరారు. నాయకులు హరీశ్, స్వరూపారాణి, అశోక్‌రెడ్డి, మంజుల, దశరథం, రవికిరణ్, చంద్రం, బాపురెడ్డి, రాంరెడ్డి, ప్రభాకర్, శోభారాణి, బాలరాణి, శ్రీకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అనుమతులు లేని భవనం కూల్చివేత యత్నం

సిద్దిపేట టౌన్: అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారంటూ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు ప్రయత్నించగా స్థానికులు, ఇంటి యజమానికి అధికారులతో వాగ్వాదానికి దిగారు. గడువు ఇవ్వాలని కోరడంతో కూల్చివేతను నిలిపేశారు. జాతీయ రహదారి పక్కనే గాదరి కనకలక్ష్మి జీప్లస్–2 భవనం నిర్మిస్తున్నారు. విషయం తెలుసుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారి స్వామి, అబీబ్‌ఉన్నీసా బేగం, ఇతర ఉద్యోగులతో కలిసి కూల్చివేసేందుకు ప్రయత్నించారు. దాంతో ఇంటి యజమాని, తన అనుచరులు వచ్చి ఉద్యోగులతో వాగ్వాదానికి దిగారు. నిరుపేద దళితులమైన తాము అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటున్నామని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎవరికీ లేని నిబంధనలు తమకే ఎందుకని, నోటీసులు కూడా ఇవ్వకుండా కూల్చివేయడమేంటని ప్రశ్నించారు. ఎస్‌ఐ గోపాలరావు, పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. నిబంధనల మేరకు నడుచుకుంటామని యజమానులు అధికారులకు చెప్పడంతో కూల్చివేతను నిలిపేశారు.

Zone Guide

రెడ్డి ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

కొముురవెల్లి(సిద్దిపేట): తెలంగాణ రెడ్డి ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా వంగ కృష్ణారెడ్డిని ఆ సంఘం జిల్లా కన్వీనర్ పుర్మ రాంరెడ్డి, జిల్లా సలహాదారుడు దండ్యాల లక్ష్మారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఉడెం గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జోర్రిగల మల్లారెడ్డి, సమన్వయకర్తగా సద్ది క్రిష్ణారెడ్డిని కోశాధికారిగా నిమ్మ దామోదర్‌రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల యూత్ అధ్యక్షులుగా బొంగు తిరుపతిరెడ్డిని, కోఆర్డీనేటర్‌గా వంగ శ్రీనివాస్‌రెడ్డిని, జిల్లా విభాగం మహిళా బాధ్యులుగా వంగ రాణి (మరిముచ్చాల సర్పంచ్) ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నరేశ్

సిద్దిపేట టౌన్: భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కోడూరి నరేశ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్‌లకు ధన్యవాధాలు తెలిపారు. ఆయన ఎన్నికకు సహకరించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూది శ్రీకాంత్‌రెడ్డికి, బీజేపి జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డికి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కలాల్ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుక

సిద్దిపేట రూరల్: భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలను స్వగ్రామం రాఘవాపూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయుల మధ్య పుట్టినరోజు చేసుకోవడం ఆనందంగా ఉందని, ఇకముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన చెప్పారు. నాయకులు రాజిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేశ్, గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

జోసెఫ్ హాల్ట్
అంశం: వాహనాల రిజిస్ట్రేషన్
ఏఎంవీఐ, సిద్దిపేట



సాక్షి: వాహన రిజిస్ట్రేషన్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

అధికారి: వాహన రిజిస్ట్రేషన్‌కు రవాణాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. అందుకు మీ సేవ, ఈ–సేవతో పాటు ఇతర ఆన్‌లైన్‌లలో సేవలు అందుబాటులో ఉంటాయి.

సాక్షి: వాహన రిజిస్ట్రేషన్‌కు ఏయే డాక్యుమెంట్లు జతపర్చాలి?

అధికారి: కొత్త వాహనానికి సంబంధించి షోరూం నుంచి టీఆర్ డాక్యుమెంట్లతో పాటు జతపర్చాల్సిన ఫారాలు అందిస్తారు. అనంతరం వాటితో మీ సేవల్లో స్లాట్ బుక్ చేసి దరఖాస్తు చేసుకోవాలి.

సాక్షి: వాహన రిజిస్ట్రేషన్‌లో కచ్చితంగా పాటించాల్సిన నిబంధన?

అధికారి: వాహనదారుడు ఖచ్చితంగా కార్యాలయానికి రావాలి. వాహనంతో పాటు ద్విచక్ర వాహనదారుడైతే హెల్మెట్ ఉండాలి.

సాక్షి: కార్యాలయంలో దళారుల ప్రమేయం అధికం అంటున్నారు?

అధికారి: అలాంటిది ఏమిలేదు. నిర్ణీత ఫీజు చెల్లించి నేరుగా వచ్చిన వాహనదారులకు సకాలంలో సేవలు అందుతాయి.

సాక్షి: ఈ మధ్య ఇంటర్నెట్ సమస్య ఉందని సేవలకు అంతరాయం కలిగినట్లు విమర్శలున్నాయి?

అధికారి: కార్యాలయానికి బీఎస్‌ఎన్‌ఎల్ ఇంటర్నెట్ ఉంది. కొన్ని సందర్భాల్లో బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో కరెంట్ లేనప్పుడు కార్యాలయంలో ఇబ్బంది కలుగుతోంది.

–సిద్దిపేటఅర్బన్

సాక్షి
సిద్దిపేట | బుధవారం |
ఆగస్టు | 30 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ Pilot/ Observer/ ATC Notification Details at Indian Navy
➔ Post Basic B SC. (Nursing) 2YD Course at Dr. NTR UHS
➔ Download HAL Technician Trainee Written Test Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
   1) 1948 2) 1953
   3) 1955 4) 1956
2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
   ఎ) సమన్యాయ పాలన
   బి) ఏక పౌరసత్వం
   సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
   డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి
3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
   2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
   3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
   4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984
4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
   1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
   2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
   3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
   4) అత్యవసర అధికారాల వల్ల
5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
   1) ఆదేశిక సూత్రాలు
   2) సంక్షేమ సూత్రాలు
   3) ప్రాథమిక హక్కులు
   4) పౌరహక్కులు
6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
   1) సుప్రీంకోర్టు
   2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
   4) గ్రామసభ
7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
   1) లోక్‌సభను రద్దు చేయడం
   2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
   3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
   4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం
8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
   1) 142 2) 144
   3) 146 4) 147
9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
   1) షెడ్యూళ్లలో అంతర్భాగం
   2) భాగాల్లో అంతర్భాగం
   3) ఆర్టికళ్లలో అంతర్భాగం
   4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం
10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1866 2) 1871
    3) 1884 4) 1862
11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
    1) ఒక నెల 2) మూడు నెలలు
    3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు
12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
    1) రాజ్యాంగబద్ధమైనవి
    2) సలహా సంఘాలు
    3) కార్య నిర్వాహక సంస్థలు
    4) శాసనపర సంస్థలు
13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
    1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
    3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
    4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో
14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
    1) రవీంద్ర వర్మ
    2) వి.టి. కృష్ణమాచారి
    3) ఎస్.ఎన్. ముఖర్జీ
    4) వరదాచారి అయ్యర్
15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
    1) అటార్నీ జనరల్
    2) యూపీఎస్‌సీ చైర్మన్
    3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    4) ప్రధాన ఎన్నికల కమిషనర్
16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
    1) రెవెన్యూ 2) ఫైనాన్స్
    3) ప్రణాళిక శాఖ
    4) సాధారణ పరిపాలన శాఖ
17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
    1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
    2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
    3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
    4) పైవన్నీ
18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
    1) అటల్ బిహారీ వాజ్‌పేయి
    2) మన్మోహన్ సింగ్
    3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ
19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
    1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
    2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
    3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
    4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్
20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1977 2) 1971
    3) 1989 4) 1991
21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
    1) రాంచీ 2) బిలాస్‌పూర్
    3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్
22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
    1) పుదుచ్చేరి 2) సిక్కిం
    3) గోవా 4) జమ్ము-కశ్మీర్
23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
    1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
    2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
    3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
    4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే
24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
    1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
    3) నార్వే 4) ఫ్రాన్స్
25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
    1) 1987, 2007 2) 1987, 2014
    3) 1997, 2014 4) 1997, 2007
26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
    1) రాజాజీ ఫార్ములా
    2) వేవెల్ ప్లాన్
    3) కేబినెట్ మిషన్ ప్లాన్
    4) మౌంట్ బాటెన్ ప్లాన్
27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
    1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
    3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ
28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 307 2) 309
    3) 314 4) 317
29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
    1) 1, 2 2) 1, 3
    3) 1, 4 4) 1
30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
    1) ఇంగ్లిష్, రాజస్థానీ
    2) కశ్మీరీ, ఉర్దూ
    3) సంస్కృతం, కొంకణి
    4) డోగ్రీ, సంతాలీ
31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
    1) 12 2) 13
    3) 14 4) 15
32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
    ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
    సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
    1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
    3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి
33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
    1) 1974, 1996 2) 1976, 1996
    3) 1974, 1998 4) 1976, 1998
34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
    2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
    3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
    4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15
35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
    1) పబ్లిక్ బిల్లులు
    2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
    4) పైవన్నీ
36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
    1) జి.ఎం.సి. బాలయోగి
    2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
    4) మనోహర్ జోషీ
37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ఠ కాల పరిమితి?
    1) ఏడాది 2) రెండేళ్లు
    3) మూడేళ్లు 4) అనిశ్చితం
38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
    1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
    3) అటల్ బిహారీ వాజ్‌పేయి
    4) చంద్రశేఖర్
39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
    1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
    3) జవహర్ లాల్ నెహ్రూ
    4) దేవెగౌడ
40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
    1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
    2) మైనారిటీలు అధికారం చేపట్టడం
    3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
    4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు
41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
    ఎ) లోక్‌సభ స్పీకర్
    బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    సి) ఉపరాష్ట్రపతి
    డి) ఉప ప్రధానమంత్రి
    1) బి, డి 2) ఎ, బి
    3) ఎ, డి 4) డి
42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
    1) 1994 2) 2004
    3) 2008 4) 2010
43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
    1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
    3) సుమిత్రా మహాజన్
    4) సుష్మా స్వరాజ్
44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 134 2) 136
    3) 137 4) 138
45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
    1) చంపకం దొరై రాజన్ కేసు
    2) ఎ.కె. గోపాలన్ కేసు
    3) బెలా బెనర్జీ కేసు
    4) శంకరీ ప్రసాద్ కేసు
46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
    1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
    3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
    1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం
48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
    1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
    3) సి.జి. సోమయ్య
    4) ఎం.పి. శర్మ
49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
    1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
    3) కేరళ 4) బిహార్
50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
    1) 2010 2) 2011
    3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these
2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph
3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these
4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya
5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh
6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman
7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these
8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires
9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador
10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy
11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka
12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali
13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29
14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married
15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya
16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK POs, Clerks & Groups

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar
18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh
19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan
20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these
21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini
22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand
23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Kharagpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal
24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic
25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan
26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these
27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande
28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik
29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank
30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu
31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas
32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia
33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA
34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain
35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia
36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong
37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany
38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya
39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these
40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



దిక్సూచిగా సీఎం దత్తత గ్రామాలు

తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కోటేశ్వరరావు

జగదేవ్‌పూర్(గజ్వేల్): సీఎం దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపేటలు వ్యవసాయ రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించి దేశానికే దిక్సూచిగా మరాలని తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం విత్తనోత్పత్తి కింద సాగు చేసిన పంటలను పరిశీలించారు. ముందుగా నర్సన్నపేటకు చెందిన బాలయ్యాయాదవ్ అనే రైతు సాగు చేసిన సాయాబీన్ పంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎర్రవల్లిలో కంది పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్ కార్పొరేషన్ ద్వారా ప్రతి ఏటా 4 నుంచి 5 టన్నుల వివిధ రకాల విత్తనాల తయారు చేసి రైతులకు సరఫరా చేస్తున్నామన్నారు. రైతులు రారాజులుగా మారడం కోసం సీఎం కేసీఆర్ పెట్టుబడి రుణాలు అందించడానికి ప్రణాళికలు చేస్తున్నారన్నారు. సెపెటంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు కమిటీలను ఎన్నుకుంటారని తెలిపారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని కోరారు. అలాగే డబుల్‌బెడ్రూం ఇళ్లను చూసి పేదల కల సాకారం అయ్యే విధంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా మేనేజర్ హెచ్‌కె సింగ్, సిబ్బంది రుబీనా, సదానందం, ప్రత్యేక అధికారి రాంచంద్రం, ఎఓ రమేష్, ఎఈఓ శివ, రైతులు మహేందర్‌రెడ్డి, బాలయ్య, వీడీసీ సభ్యులు బాల్‌రాజు, శ్రీశైలం, రాంరెడ్డి ఇతర అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సోయాబీన్ పంటను పరిశీలిస్తున్న కోటేశ్వరరావు

క్రీడలతో మానసికోల్లాసం



పిరమిడ్ ఆకృతిలో విద్యార్థుల విన్యాసాలు

కొండపాక(గజ్వేల్): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర ధారుడ్యాన్ని పెంచుతాయని వేదా ఇంటర్నేషనల్ పాఠశాల మేనేజర్ మాధవీలత అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా సంబరాలు అంబరాన్నంటాయి. పిరమిడ్ ఆకృతిలో విద్యార్థుల విన్యాసాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమీలను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రిన్సిపల్ జోసఫ్ కిరణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాఠ్యాంశాల్లో క్రీడల కూడా సబ్జెక్టుగా ఉండే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాలు పాటలపై డ్యాన్సులు చేశారు. కాగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశం, సరిత, శైలజ, రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు డీఈఓ అభినందన

హుస్నాబాద్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల నిర్వహించిన సౌత్ ఏషియా స్థాయిలో తైబాక్సింగ్ క్రీడా విభాగం పోటీల్లో గెలుపొందిన హుస్నాబాద్‌కు చెందిన క్రీడాకారులను మంగళవారం డీఈఓ కృష్ణారెడ్డి అభినందించారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తైబాక్సింగ్ పోటీల్లో గెలుపొంది మోడల్స్ సాధించిన విద్యార్థులు ఎం. స్వర్ణజిత్, పి. తరుణ్, మనోహర్, భగత్, లక్ష్మీనారాయణ, వికాస్, మహేశ్‌లను డీఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వర్‌రావు, కోచ్ కంటే రాజు, ఫీజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న డీఈఓ కృష్ణారెడ్డి

నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డి

- మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన

సిద్దిపేట కమాన్: మండలంలోని ఎన్సాన్‌పల్లి శివారులోని 25 ఎకరాల 15 గుంటల స్థలంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను మంగళవారం క్షేత్ర స్థాయిలో కలెక్టర్ వెంకట్‌రారెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రాంత భూనిర్వాసితులతో కలెక్టర్ చర్చలు జరిపారు. నిర్వాసితులకు అందాల్సిన పరిహారం విషయంపై ఆరాతీయాలని జాయింట్ కలెక్టర్ పద్మాకర్‌కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ముత్యంరెడ్డి, డైరెక్టర్ మెడికల్ కళాశాల తమిళ్ వెరసి, సిద్దిపేట తహసీల్దార్ పరమేశ్వర్, మెడికల్ డిప్యూటీ ఈఈ విశ్వప్రసాద్, సర్వేయర్ రాంభద్రం, ఇతర సిబ్బంది ఉన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డి

త్రీ స్టార్ హోటల్ స్థలం..

సిద్దిపేట టౌన్: కలెక్టర్ కార్యాలయం సమీపంలో నిర్మించతలపెట్టిన త్రీ స్టార్ హోటల్ నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని కలెక్టర్ వెంకట్‌రారెడ్డి పరిశీలించారు. నాంచారుపల్లి శివారు నాగుల బండ వద్ద రెండు ఎకరాల స్థలాన్ని గతంలోనే ప్రతిపాదించి, ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ స్థలాన్ని మంగళవారం ఉదయం కలెక్టర్, ఆర్డీఓ ముత్యంరెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం కొండపాక మండలం దుద్దెడ గ్రామ శివారులో 692 సర్వే నంబరులోని 6 ఎకరాలు, 668 సర్వే నంబర్‌లోని ఆరున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని వారు పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్ఐ రాజిరెడ్డి ,కొండపాక వీఆర్వో బాలకృష్ణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



కొమురవెల్లి(సిద్దిపేట): మల్లన్న ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై రోడ్డు వర్షానికి తెగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజీవ్ రహదారి (సిద్దిపేట కమాన్) నుంచి వచ్చే రోడ్డులో కమాన్ సమీపంలో రోడ్డు కింద భాగం మట్టికొట్టుకుపోవడంతో కిందకు దిగడం ఇబ్బందిగా మారింది. వెంటనే పూడ్చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321


టి.. అంటే టిఫిన్ రెడీ!

రుచి.. శుచి..

- తక్కువ ధరలోనే..
- పట్టణంలో కొత్త ట్రెండ్

సిద్దిపేటఅర్బన్: ఉదయం లేవగానే ఉరుకులు, పరుగులతో హడావుడిగా కార్యాలయానికి నడిచే సగటు పట్టణ జీవికి టిఫిన్ తినేందుకూ తీరిక ఉండదు. ఏ హోటళ్లోకో వెళ్తే అక్కడ నిలబడి వేచి చూసేంత సమయమూ ఉండదు.. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని ప్రారంభించినవే 'మొబైల్ టిఫిన్ సెంటర్లు'. తక్కువ ధరలోనే నాణ్యమైన, రుచికరమైన టిఫిన్లు అందిస్తున్న మొబైల్ సెంటర్లు పట్టణ వాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఫోన్లో ఆర్డరిస్తే చుట్టుపక్కల ఎక్కడికైనా బిర్యానీలు తెచ్చిచ్చే రెస్టారెంట్లు ఏర్పాటైన సిద్దిపేటలో ఇప్పుడు మొబైల్ టిఫిన్ సెంటర్లు కూడా మొదలయ్యాయి. పట్టణంలో పోస్టాఫీస్, ముస్తాబాద్, హౌసింగ్ బోర్డు, తదితర కూడళ్లలో ఉదయాన్నే మొబైల్ టిఫిన్ సెంటర్లు కనిపిస్తున్నాయి. వినూత్నంగా ఆలోచించిన కొందరు ఔత్సాహికులు పట్టణంలో పలుచోట్ల టాటా ఏస్ ఆటోలో టిఫిన్ సెంటర్ నిర్వహణ కోసమే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయించుకున్నారు. ఏదో ఒక కూడలిలో ఆగి స్టవ్ వెలిగించి వేడివేడిగా పూరీ, ఇడ్లీ, వడలు రెడీ చేస్తుంటే అలా రోడ్డున వెళ్లే వారూ ఆరగించకుండా ఉండలేకపోతున్నారు.



కుటుంబానికి ఉపాధి

పట్టణంలోని పలు కుటుంబాలు మొబైల్ హోటల్స్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాయి. కుటుంబంలోని నలుగురు వ్యక్తులతో సెంటర్‌ను సులభంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట సరిపడా సరుకులు తెచ్చుకుని ఉదయం నాలుగింటికి నిద్రలేచి చట్నీ, సాంబార్‌లు తయారు చేసుకుని వాహనాల్లో ఉదయం ఏడు గంటలకల్లా ఏదో ఒక కూడలికి చేరుకుంటున్నారు. 11గంటల లోగా పని ముగించుకుంటున్నారు. వాటికి ఇతర నిర్వహణ వ్యయాలూ ఉండవు. దాంతోనే తక్కువ ధరకే టిఫిన్లు ఇవ్వగలుగుతున్నామంటున్నారు నిర్వాహకులు.

తక్కువ ధరకే..

ఇటీవల టిఫిన్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్కో ప్లేటుకు రూ. 30వరకు చెల్లించాల్సి వస్తోంది. కానీ మొబైల్ టిఫిన్ సెంటర్లలో మాత్రం రూ. 15కే ఇడ్లీ, పూరీ, వడ... ఇలా అన్ని టిఫిన్లు లభిస్తున్నాయి. దాంతో చాలామంది వాటివైపే మొగ్గు చూపుతున్నారు.

రూ. 15కే రుచికరమైన టిఫిన్



ఉదయాన్నే టిఫిన్ చేసొద్దామని హోటల్‌కు బయల్దేరి పోస్టాఫీసు దగ్గర మిత్రుడు కలిస్తే ఆగి మాట్లాడుతున్నా. ఇంతలోనే టాటా ఏస్ వాహనం వచ్చి ఆగింది. అందులోంచి దిగిన కొందరు వ్యక్తులు దాన్ని హోటల్‌గా మార్చి టిఫిన్‌లు సిద్ధం చేశారు. రూ. 15కే రుచికరమైన టిఫిన్ అందించారు.

–బాబ్జి, సిద్దిపేట

హోటల్‌కు బదులు ఇక్కడే...



ఇంట్లో ఎవరూ లేకుంటే ఉదయం ఏదో హోటల్‌కు వెళ్లి టిఫిన్ తినొచ్చేవాళ్లం. ఇటీవల ఓ మిత్రుడు కలిసి టిఫిన్ తినేందుకు హోటల్‌కు వెళ్లాల్సిన పనిలేదని, హోటలే మన దగ్గర్లోకి వచ్చిందని చెప్పాడు. మొబైల్ టిఫిన్ సెంటర్లు చూసి ఆశ్చర్యం వేసింది. అక్కడే టిఫిన్ చేశాం. హోటల్‌లో ఒక్కరికి అయ్యే ఖర్చులో ఇద్దరం ఇక్కడే తినేశాం.

–గంగాధర్, సిద్దిపేట

న్యూస్ బాక్స్

సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం

1న పింఛన్ విద్రోహదినం

- ఉపాధ్యాయ సంఘాల మద్దతు



బెజ్జంకిలో...

సిద్దిపేట రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం శాపంగా మారిందని, పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ చేపట్టిన సామూహిక సెలవులకు పీఆర్‌టీయూ మద్దతిస్తోందని అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి తెలిపారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయులంతా శుక్రవారం సామూహికంగా సెలవులు పెట్టి పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, టీటీఎఫ్ మండలాధ్యక్షుడు నర్సింహాచారి, ఎస్‌టీయూ నాయకులు సత్యం, టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. తెలుగు, హిందీ, పీఈటీ పోస్టులు మంజూరు చేస్తూ వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. శుక్రవారం జరిగే నిరసనలో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బెజ్జంకి(సిద్దిపేట): పింఛన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌ల వద్ద తలపెట్టిన ధర్నాకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సందర్శించి టీపీటీఎఫ్ సభ్యత్వాలను అందించారు. 11ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, శివాజీ, అమరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

చేర్యాల(సిద్దిపేట): గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తెలుగు శాఖ అధ్యక్షులు బాలరాజులు మాట్లాడారు. తెలుగు భాష మాధుర్యం, కమ్మదనాన్ని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పుష్ప, త్యాగయ్య, రాజ్‌కుమార్, సాదిక్‌ఆలీ, బాలసుబ్రమణ్యం, పల్లవి, సూర్యనారాయణ, శారద పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో..

జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీధర్, అధ్యాపకులు స్వప్న, విద్యాసాగర్, శ్యాంసుందర్, ఆదిలక్ష్మి, పరుశరాములు, శ్రీనివాసులు, రవి, సుష్మిత, కవిత, రాజ్‌కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

ఎముకల ఫ్యాక్టరీని మూసేయాలని వినతి

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని చుంచనకోట సమీపంలోని ఎముకల ఫ్యాక్టరీని మూసేయాలని ఉపసర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు గ్రామస్తులు తహసీల్దార్ విజయసాగర్‌కు వినతిపత్రం అందించారు. గ్రామ సమీపంలోని గుట్టల్లో ఏర్పాటు చేసిన ఎముకల ప్యాక్టరీ నుంచి వచ్చే దుర్గంధంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కడి నుంచో ఎముకలను తెచ్చి ఇక్కడ చూర్ణం చేసి తిరిగి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని ఆరోపించారు. దుర్గంధంతో ప్రజలు రోగాల పాలవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి ఫ్యాక్టరీని మూసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వడ్లకొండ సంజీవులు, వెంకటేశ్, నర్సిరెడ్డి, చంద్రమౌళి, హరి, రవి, రమేశ్, వెంకటేశ్, మహేందర్, బాలరాజు, శ్రీకాంత్, సిద్దులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

లోకల్ వాయిస్

డ్రైనేజీలు శుభ్రం చేయించాలి



సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట పట్టణంలోని 30వ వార్డులో డ్రైనేజిలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు పేరుకుపోవడంతో దోమలతో అవస్థలు పడుతున్నారు. దానిపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

–రామ్, సిద్దిపేట

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

పూర్తికావస్తున్న భగీరథ పనులు

సిద్దిపేట రూరల్: మండలంలోని నారాయణ రావుపేటలో మంగళవారం మిషన్ భగీరథ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగభూషణం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 134 గ్రామాల్లో రూ. 76.76 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. 134 గ్రామాల్లో 534 కిలోమీటర్ల పైప్‌లైనుకు గాను 420 కిలోమీటర్లు పూర్తైందని తెలిపారు. నియోజకవర్గంలో 42 వేల365 నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 90 గ్రామాల్లో పైప్‌లైన్ ఫ్లో కంట్రోల్ వాల్ ద్వారా నీటిని అందిస్తున్నట్లు తెలిపా రు.

పార్టీ బలోపేతానికి కృషి

నంగునూరు(సిద్దిపేట): వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాజగోపాల్‌పేట, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, దర్గపల్లిల్లో బూత్‌కమిటీ సమావేశాలు నిర్వహించారు. మండలాధ్యక్షుడు తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నరోత్తంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి, భాస్కర్, మహిపాల్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ కార్డుల పంపిణీ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని పెద్దకోడూరు గ్రామంలో మంగళవారం ఉపాధిహామీ కూలీలకు జాబ్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జాఫర్‌ఖాన్ మాట్లాడుతూ నిరుపేదలకు ఉపాధిహామీ పథకం వరం లాంటిదన్నారు. సర్పంచ్ సునీత, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఏపీఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్‌డే..



పేరు : సాత్విక్
పుట్టిన తేదీ : 30-08-2015
అమ్మ, నాన్న : పరశురాములు, వైష్ణవి
సెల్ : 9959859187



సిద్దిపేటకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జి

సిద్దిపేటజోన్: పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మంత్రి హరీశ్‌రావు సలహామేరకు ఏర్పాటు చేయనున్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు మంగళవారం సిద్దిపేటకు వచ్చాయి. వాటిని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు పరిశీలించారు.

'ప్రభుత్వంపై విమర్శలు తగవు'

చిన్నకోడూరు(సిద్దిపేట): పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ మండలాధ్యక్షుడు ములకల కనకరాజు, పీఏసీఎస్ చైర్మన్ కీసరి పాపయ్య, మాజీ ఎంపీపీ రామచంద్రంతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో తమ ఉనికికే ప్రమాదముందని అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టులు పూర్తయితే బీడు భూముల్లో బంగారం పండుతుందన్నారు.

ఉనికికోసమే విమర్శలు...

సిద్దిపేటఅర్బన్: ప్రభుత్వ పథకాలకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చెన్నోజు రాజాచారి విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే అడ్డుకోవడం తగదన్నారు. కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్‌ల ద్వారా కోటి ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. మిషన్ కాకతీయతో పూడుకుపోయిన చెరువులు, కుంటలను అభివృద్ధి పరిచి భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ప్రతిపక్షాలు ఉనికి కోసమే విమర్శలు చేస్తున్నాయని, ప్రజలే సరైన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో కట్ట శ్రీనివాసాచారి, బాలకృష్ణాచారి, నాగరాజుచారి పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

నంగునూరు(సిద్దిపేట): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేసి ఉపాధ్యాయుల సత్తా చాటుదామని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి పిలుపునిచ్చారు. ఐక్యఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినోత్సవం పోస్టర్‌ను మంగళవారం నంగునూరులో ఆవిష్కరించారు. నర్సింలు, సురేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, నరేశ్‌కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, గోవర్ధన్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కోటేశ్ పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పీఆర్టీయూ పోరాటం చేస్తుందని మండల అధ్యక్ష కార్యదర్శులు జె.శ్రీనివాస్‌రెడ్డి, పి.రాజయ్య అన్నారు. సీపీఎస్ రద్దు కోసం జరిగే ఉద్యమాలకు పీఆర్టీయూ పూర్తిస్థాయి మద్దతు తెలుపుతుందన్నారు. సెప్టెంబర్ 1ని పీఆర్టీయూ సభ్యులందరూ సామూహిక సెలవుకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని పోతిరెడ్డిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక వీరభద్ర బుక్ డిపో యజమాని వంగపల్లి వెంకటేశంగుప్తా మంగళవారం స్కూల్ బ్యాగులను అందజేశారు. 1వ, 2వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో బ్యాగులు, స్కేల్లు, డిక్షనరీలను పంపిణీ చేశారు. ఆయన దాతృత్వాన్ని పాఠశాల హెచ్‌ఎం ముస్త్యాల పుష్ప, సర్పంచ్ కొక్కొండ యాదయ్యలు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్‌చారి, మల్లేశం, అజయ్‌కుమార్, ఉగ్రరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కొముురవెల్లి(సిద్దిపేట): టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు రాంపెల్లి అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓ రాములుకు వినతిపత్రం అందించారు. సకల జనుల సమ్మె ఈసీఎల్‌లు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు మండల సమన్వయ సమావేశం నిర్వహించాలని కోరారు. నాయకులు హరీశ్, స్వరూపారాణి, అశోక్‌రెడ్డి, మంజుల, దశరథం, రవికిరణ్, చంద్రం, బాపురెడ్డి, రాంరెడ్డి, ప్రభాకర్, శోభారాణి, బాలరాణి, శ్రీకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అనుమతులు లేని భవనం కూల్చివేత యత్నం

సిద్దిపేట టౌన్: అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారంటూ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు ప్రయత్నించగా స్థానికులు, ఇంటి యజమానికి అధికారులతో వాగ్వాదానికి దిగారు. గడువు ఇవ్వాలని కోరడంతో కూల్చివేతను నిలిపేశారు. జాతీయ రహదారి పక్కనే గాదరి కనకలక్ష్మి జీప్లస్–2 భవనం నిర్మిస్తున్నారు. విషయం తెలుసుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారి స్వామి, అబీబ్‌ఉన్నీసా బేగం, ఇతర ఉద్యోగులతో కలిసి కూల్చివేసేందుకు ప్రయత్నించారు. దాంతో ఇంటి యజమాని, తన అనుచరులు వచ్చి ఉద్యోగులతో వాగ్వాదానికి దిగారు. నిరుపేద దళితులమైన తాము అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటున్నామని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎవరికీ లేని నిబంధనలు తమకే ఎందుకని, నోటీసులు కూడా ఇవ్వకుండా కూల్చివేయడమేంటని ప్రశ్నించారు. ఎస్‌ఐ గోపాలరావు, పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. నిబంధనల మేరకు నడుచుకుంటామని యజమానులు అధికారులకు చెప్పడంతో కూల్చివేతను నిలిపేశారు.

Zone Guide

రెడ్డి ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): తెలంగాణ రెడ్డి ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా వంగ కృష్ణారెడ్డిని ఆ సంఘం జిల్లా కన్వీనర్ పుర్మ రాంరెడ్డి, జిల్లా సలహాదారుడు దండ్యాల లక్ష్మారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఉడెం గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జోగ్రిగల మల్లారెడ్డి, సమన్వయకర్తగా సద్ది క్రిష్ణారెడ్డిని కోశాధికారిగా నిమ్మ దామోదర్‌రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల యూత్ అధ్యక్షులుగా బొంగు తిరుపతిరెడ్డిని, కోఆర్డీనేటర్‌గా వంగ శ్రీనివాస్‌రెడ్డిని, జిల్లా విభాగం మహిళా బాధ్యులుగా వంగ రాణి (మరిముచ్చాల సర్పంచ్) ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నరేశ్

సిద్దిపేట టౌన్: భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కోడూరి నరేశ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్‌లకు ధన్యవాధాలు తెలిపారు. ఆయన ఎన్నికకు సహకరించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూది శ్రీకాంత్ రెడ్డికి, బీజేపి జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డికి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కలాల్ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుక

సిద్దిపేట రూరల్: భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలను స్వగ్రామం రాఘవాపూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయుల మధ్య పుట్టినరోజు చేసుకోవడం ఆనందంగా ఉందని, ఇకముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన చెప్పారు. నాయకులు రాజిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేశ్, గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



జోసెఫ్ హోల్ట్

అంశం: వాహనాల రిజిస్ట్రేషన్

ఏఎంవీఐ, సిద్దిపేట



సాక్షి: వాహన రిజిస్ట్రేషన్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

అధికారి: వాహన రిజిస్ట్రేషన్‌కు రవాణాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. అందుకు మీ సేవ, ఈ–సేవతో పాటు ఇతర ఆన్‌లైన్‌లలో సేవలు అందుబాటులో ఉంటాయి.

సాక్షి: వాహన రిజిస్ట్రేషన్‌కు ఏయే డాక్యుమెంట్లు జతపర్చాలి?

అధికారి: కొత్త వాహనానికి సంబంధించి షోరూం నుంచి టీఆర్ డాక్యుమెంట్లతో పాటు జతపర్చాల్సిన ఫారాలు అందిస్తారు. అనంతరం వాటితో మీ సేవల్లో స్లాట్ బుక్ చేసి దరఖాస్తు చేసుకోవాలి.

సాక్షి: వాహన రిజిస్ట్రేషన్‌లో కచ్చితంగా పాటించాల్సిన నిబంధన?

అధికారి: వాహనదారుడు ఖచ్చితంగా కార్యాలయానికి రావాలి. వాహనంతో పాటు ద్విచక్ర వాహనదారుడైతే హెల్మెట్ ఉండాలి.

సాక్షి: కార్యాలయంలో దళారుల ప్రమేయం అధికం అంటున్నారు?

అధికారి: అలాంటిది ఏమిలేదు. నిర్ణీత ఫీజు చెల్లించి నేరుగా వచ్చిన వాహనదారులకు సకాలంలో సేవలు అందుతాయి.

సాక్షి: ఈ మధ్య ఇంటర్నెట్ సమస్య ఉందని సేవలకు అంతరాయం కలిగినట్లు విమర్శలున్నాయి?

అధికారి: కార్యాలయానికి బీఎస్‌ఎన్‌ఎల్ ఇంటర్నెట్ ఉంది. కొన్ని సందర్భాల్లో బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో కరెంట్ లేనప్పుడు కార్యాలయంలో ఇబ్బంది కలుగుతోంది.

–సిద్దిపేటఅర్బన్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



దుబ్బాక:చినుకు పడితే దుబ్బాక బస్టాండ్ చిత్తడిగా మారుతోంది. ప్రతి రోజూ వందలాది మంది ప్రయాణికులు బస్టాండ్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. కొద్దిపాటి వర్షం పడితే చాలు బురదమయం అవుతోంది. ప్రధాన ద్వారం వద్ద ఏర్పడిన గుంతను సీసీతో పూడ్చాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

ఉద్యమంలా హరితహారం

- గ్రామస్తుల్లో పెరుగుతున్న ఆసక్తి
- ఇంటింటికీ మొక్కల పంపిణీ
- మొక్కల ఆవశ్యకతపై అవగాహన



రోడ్ల పక్కన నాటిన మొక్కలు

దుబ్బాకరూరల్(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన హరితహారం కార్యక్రమం ఉద్యమంలా ముందుకు దూసుకు పోతుంది. చిన్నలు, పెద్దలు, ప్రభుత్వ ఉద్యోగులు మొక్కలు నాటాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటితే సమృద్ధిగా వర్షాలు పడతాయి.

దుబ్బాక మండలంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటారు. మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీ పరిధిల్లో మొక్కలు నాటారు. రోడ్లకు ఇరువైపులా, పాఠశాల ఆవరణ, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ, దేవాలయాల ఆవరణ, ప్రైవేట్ సంస్థలు ఉద్యమంలా మొక్కలు నాటారు. పన్నెండు లక్షల ఇరవై వేల మొక్కలు నాటాలనేది లక్ష్యం. ఇప్పటి వరకు మండలంలో మూడు లక్షల యాభై వేలకు పైగా మొక్కలు నాటారు. మండల పరిధిలో వన నర్సరి ద్వారా-13 నర్సరిలు, డ్వామా ద్వారా-3 నర్సరిలు సాగువుతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీకి నాలుగు వేల మొక్కలు పంపిణీ చేశారు. నాటిన మొక్కలకు 20 వేలకు పైగా ట్రీ గార్డులు పంపిణీ చేశారు. మొక్కలు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటిన అవి పెరిగి భారీ వృక్షాలుగా మారి అవి మనల్ని రక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం కాకుండా ఆపుతాయి. మొక్కలు నాటితే అవి పెద్ద వృక్షాలుగా మారిన తర్వాత మనకు పండ్లు, పూలు, ఇంటి అవసరాకు కలపను ఇస్తాయి. చెట్లను నరక కుండా వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

ప్రతి మొక్కను సంరక్షించాలి



మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. నాటిన ప్రతి మొక్కకు నీళ్లు తప్పని సరిగా పోయాలి. మొక్కలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు తప్పని సరిగా నాటలి. మొక్కలు నాటడం వల్ల సమృద్ధిగా వర్షాలు పడతాయి. వర్షాలు బాగా పడితే చెరువులు నిండి భూగర్భ జలాలు పెరగడం వల్ల పంటలు బాగా పండుతాయి.

– ఎంపీపీ ర్యాకం పద్మశ్రీరాములు

3.50లక్షలకు పైగా మొక్కలు నాటాం

మండలంలో 12లక్షల ఇరవైవేల మొక్కలు నాటాలనేది సర్కారు లక్ష్యం. ఇప్ప టి వరకు మండలంలో 3.50లక్షలకు పైగా మొక్క లు నాటాం. ప్రతి గ్రామ పంచాయతీకి నాలుగు వేలకు పైగా మొక్కలు పంపిణీ చేశాం. ఇరవై వేలకు పైగా ట్రీ గార్డులు పంపిణీ చేశాం. మండలంలో 16 నర్సరిల ద్వారా మొక్కలు సాగవుతున్నాయి. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటారు.

–ఎంపీడీఓ లక్ష్మణరావు

న్యూస్ బాక్స్

నాయీబ్రహ్మణ సొసైటీ అధ్యక్షుల ఎంపిక



దుబ్బాక:మండలంలోని బొప్పాపూర్, ఎనగుర్తి, ఆకారం, రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి గ్రామాలకు చెందిన నాయీ బ్రహ్మణులతో కలిసి నాయీ బ్రహ్మణ సొసైటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షులుగా ఎనగుర్తి గ్రామానికి చెందిన జనగామ రాజలింగం, ఉపాధ్యక్షులు పల్వాజి చిన్న నర్సింలు(బొప్పాపూర్), ప్రధాన కార్యదర్శి మంగళారపు శ్రీకాంత్(రఘోత్తంపల్లి), సహాయ కార్యదర్శి మంగళి భూమయ్య(ఆకారం), కోశాధికారి మంగళారపు కై లాసం(ఆకారం), కార్యవర్గ సభ్యులుగా మంగళి బొందయ్య, మంగళారపు దేవరాజు, గౌరవ పెద్దలు మంగళారపు మారుతి, జనగామ గంగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

హాకీ మాంత్రికుడు 'ధ్యాన్ చంద్'



దుబ్బాక:ప్రపంచంలోనే హాకీకి పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చిన వ్యక్తి హాకి మాంత్రికుడు ధ్యాన్‌చంద్ అని ఎస్ఐ సుభాష్ గౌడ్ అన్నారు. ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం దుబ్బాకలో వెంకటేశ్వర బీపీఈడీ కళాశాల విద్యార్థులు చేపట్టిన ర్యాలీకి ఎస్ఐ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ క్రీడను జాతీయ ఆటగా భారత ప్రభుత్వం గుర్తించిందన్నారు. ధ్యాన్‌చంద్ జయంతిన ప్రభుత్వం స్పోర్ట్స్ దినోత్సవంగా జరుపుకోవడం క్రీడాకారులకెంతో సంతోషమన్నారు. హాకీ క్రీడను దేశంలో అత్యధిక మంది క్రీడాకారులు అభిమానిస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల పీఈటీలు గడ్డం కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలకు జరిమానా విధిస్తున్న రామేశ్వర్‌రెడ్డి

రాయపోలు(దుబ్బాక):అనుమతులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రామేశ్వర్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న సూరంపల్లికి చెందని చతుర్వేద టాలెంట్ పాఠశాల బస్సును వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సీజ్‌చేశారు. అలాగే తిరుమల ఎర్త్‌మూవర్స్‌కు చెందిన వాహనాన్ని సీజ్‌చేశారు. మరికొన్ని వాహనాలకు జరిమానాలు విధించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్సు తదితర ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. వాహనాలను దౌల్తాబాద్ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

తిర్మలాపూర్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరం



రాయపోలు(దుబ్బాక):దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్‌లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందుప్రియాల్ పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రమాదేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 9 నెలల పైబడి 15 సంవత్సరాలలోపు విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదవరెడ్డి తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్

ఇంటింటికీ సంక్షేమ పథకాలు



రాయపోల్(దుబ్బాక):మా గ్రామం కొత్తపల్లి అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేకంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు. హరితహారం కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున చేపడుతున్నాం. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందేలా ఎమ్మెల్యే రామలింగారెడ్డి చూస్తున్నారు.గ్రామంలో సమ స్యలు లేకుండా చూస్తున్నా రు.

–కే.రాజు, కొత్తపల్లి, రాయపోల్

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

సామూహిక సెలవు కోరుతూ వినతి

మిరుదొడ్డి(దుబ్బాక): సెప్టెంబర్ ఒకటిన సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సామూహిక సెలవు కావాలని కోరుతూ మంగళవారం కాసులాబాద్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఈఓ జోగు ప్రభుదాసుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రశేఖర్, అబ్రహం, స్వామి, యాదగిరి, బాలకిషన్, సత్యనారాయణ, రాజయ్య, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

తొగుట(దుబ్బాక):సీపీఎస్‌ను రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు సెప్టెంబర్ 1న సామూహిక సెవులు ప్రకటించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజిరెడ్డికి వారు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బగన్ మోహన్, ఎన్.నర్సింలు, బి.నర్సింలు, గుండాల రవీందర్, ఇందిరా దేవి, భిక్షపతి, మురళి, రవీందర్ పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్‌దే అధికారం

తొగుట(దుబ్బాక):2019 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకు రావడం ఖాయమని యువజన కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ప్రదాన కార్యదర్శి తాళ్ల స్వామి ధీమా వ్యక్తం చేశారు. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, ఎండీ.జలీల్, కరుణాకర్, కురాదుల్లా, కనకరాజు, గణేశ్, ఆంజనేయులు, శ్రీను, ప్రశాంత్,స్వామి పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌పై విమర్శలు మానాలి

మిరుదొడ్డి(దుబ్బాక): టీఆర్ఎస్‌పై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దుబ్బాక ఇన్‌చార్జి రఘునందన్ రావు చేస్తున్న విమర్శలు మానుకోవాలని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన నంట బాపురెడ్డి హితువు పలికారు. మంగళవారం మిరుదొడ్డిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపైనే కాకుండా ఎమ్మెల్యే రామలింగారెడ్డిని విమర్శించే నైతిక హక్కు రఘునందన్‌రావుకు లేదన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

దుబ్బాక:మండలంలోని చీకోడు–దుబ్బాక ప్రధాన రహదారికి వెళ్లే ప్రాంతంలో కరెంట్ స్తంభాలు వంగి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ రహదారి గుండా ప్రతి రోజు ప్రయాణికులు, విద్యుత్ అధికారులు ప్రయాణిస్తుంటారు. ఇటువైపు వెళ్లే అధికారులు ఒరిగిన స్తంభాలను చూసుకుంటూ వెళ్తారే తప్ప వాటిని సరిచేద్దామనే ఆలోచన వారికి రాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



దేశానికే ఆదర్శం ‘కల్యాణలక్ష్మి’

ఎమ్మెల్యే రామలింగారెడ్డి



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక తహసీల్దార్ కార్యాలయంలో 151 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే పెండ్లిడుకు వచ్చిన పేద కుటుంబాల వధువులకు కేసీఆర్ ప్రభుత్వం రూ. 75 వేలను అందిస్తోందని, పెండ్లీడుకొచ్చిన పేద వధువులకు సీఎం కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు లేకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ర్యాకం పద్మ శ్రీరాములు, వైస్ ఎంపీపీ బానాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి సంజీవరెడ్డి, తహసీల్దార్ అరుణ, ఆర్ఐ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలోని సింది శ్రీశైలంకు, మల్లుపల్లి గ్రామానికి చెందిన రమేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి మంగళవారం ఆయన స్వగృహమైన సిద్దిపేటలో అందించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి, వైస్ ఎంపీపీ తుమ్మల బాల్‌రాజు, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సిద్ది భూపతిగౌడ్, నాయకులు రమేష్, రాములు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో బతుకమ్మ పండగ సంబరాల్లో బతుకమ్మలను మట్టిరోడ్డుపై పెట్టి ఆడుతున్న సమయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సీసీ నిర్మాణం చేపడితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని మంగళవారం గ్రామస్తులు ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి దృష్టికి తెచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీసీ నిర్మాణానికి రూ. 5లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెలల్యే సోలిపేట రామలింగారెడ్డికి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు మల్లేశం, ఎల్లేశం, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, నాగిరెడ్డి, జయరాములు, భైరవరెడ్డి, నర్సింహులు, రాజయ్య, ఎల్లయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

పార్వతీ తనయా నమోస్తుతే..





దుబ్బాకరూరల్(దుబ్బాక):పట్టణంలోని ఈశ్వర యూత్, అప్పనపల్లిలోని శ్రీసీతారామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తొగుట(దుబ్బాక):సీపీఎస్‌ను రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు సెప్టెంబర్ 1న సామూహిక సెవులు ప్రకటించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజిరెడ్డికి వారు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బగన్ మోహన్, ఎన్.నర్సింలు, బి.నర్సింలు, గుండాల రవీందర్, ఇందిరా దేవి, భిక్షపతి, మురళి, రవీందర్ పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లను వెంటనే చెల్లించాలి

దుబ్బాకరూరల్(దుబ్బాక):పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్‌లను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టీజీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇస్తారిగల్ల చరణ్‌తేజ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేయక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే స్కాలర్ షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వేణు, చిన్నరాజు, పవన్, ప్రవీణ్, నవీన్, సాయి, విక్కి, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

Zone Guide

ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

మిరుదొడ్డి(దుబ్బాక): 2017–18 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ అడ్మిషన్లను ప్రారంభించినట్లు ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. జగదీశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ విద్యా విధానం ద్వారా 10వ తరగతి చదవడానికి చక్కని అవకాశం కులుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు భూంపల్లి ఉన్నత పాఠశాలలో గానీ, సెల్: 9705282198 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు కూరగాయల సంత

దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక–భూంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రతి బుధవారం కూరగాయల సంత నిర్వహిస్తారు. ఈసంతకు దుబ్బాక– మిరుదొడ్డి మండలాలకు చెందిన ప్రజలు విరివిగా వస్తుంటారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కూరగాయల క్రయవిక్రయాలు చేస్తారు.

వెంకట్రావుపేటలో స్వచ్ఛ భారత్

తొగుట(దుబ్బాక):మండల పరిధిలోని వెంకట్రావుపేటలో పరిసరాలను పరిశుభ్ర పరిచే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి వీధుల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించేందుకు సర్పంచ్ జీడిపల్లి అంజమ్మ ప్రతాపరెడ్డి చర్యలు చేపట్టారు. మురుగు నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందకుండా నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, రాంరెడ్డి, స్వామి, రాజశేఖర్, గ్రామ పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కొండల్‌రెడ్డి
అంశం : ఉపాధిహామీ
టెక్నికల్ అసిస్టెంట్

సాక్షి: మీ పరిధిలో ఎక్కడెక్కడ ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి?
అధికారి: మండల పరిధిలోని ఖాజీపూర్, రుద్రారంతో పాటు మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి.
సాక్షి: మూడు గ్రామాల్లో ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి?
అధికారి: మూడు గ్రామాల్లో మొత్తం 2800 జాబ్ కార్డులు ఉన్నాయి.
సాక్షి: మొత్తం ఎంత మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు?
అధికారి: సుమారుగా 5 వేల మంది ఉపాధి కూలీలు ఉన్నారు.
సాక్షి: మూడు గ్రామాల్లో ఇప్పటి వరకు హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?
అధికారి: సుమారు 40 వేల పై చిలుకు మొక్కలు నాటడం జరిగింది.
సాక్షి: హరితహారంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ జరిగిందా?
అధికారి: హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ 5 రకాల పండ్ల మొక్కల పంపిణీ చేయడం జరిగింది.
సాక్షి: హరితహారంలో నాటిన మొక్కలకు ఏవిధంగా రక్షణ కల్పిస్తున్నారు?
అధికారి: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించడానికి ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తున్నాం.
సాక్షి: ఉపాధి హామీలో పని చేసిన కూలీలకు డబ్బులు ఏవిధంగా చెల్లిస్తున్నారు?
అధికారి: ప్రతి ఉపాధి కూలీలకు బ్యాంకు అక్కౌంట్లు ఇప్పించడం జరిగింది. బ్యాంకుల ద్వారానే కూలీలకు డబ్బులు చెల్లించడం జరుగుతుంది.

–మిరుదొడ్డి



ములుగు : మర్కూక్–నారాయణపూర్ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పచ్చగడ్డి, పిచ్చిమొక్కలు రోజురోజుకూ రోడ్డును కమ్ముకుంటున్నాయి. దీంతో వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలతో రోడ్డు పక్కకు వెళ్లాలంటే ఎక్కడ గుంతలున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

శిథిలావస్థలో నీటి ట్యాంక్‌లు



- తరచూ పెచ్చులూడుతున్న వైనం
- భయం గుప్పిట్లో జనం
- ప్రతిపాదనలు చేయని అధికారులు

వర్గల్(గజ్వేల్): మండలంలోని రక్షిత ట్యాంకులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నాయి. ఏ క్షణాన కుప్పకూలుతుందో తెలియని పరిస్థితిలో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది.

వర్గల్ మండలంలో తాగునీటి సరఫరా నిమిత్తం గ్రామగ్రామాన రక్షిత ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు. అందులో పలు ట్యాంకులను దశాబ్దాల క్రితం నిర్మించినవే దీంతో అవి శిథిలావస్థకు చేరాయి. పూర్వపు వర్గల్ మండలం పరిధిలోని నాచారం, నాచారం గుట్ట, నెంటూరు, వర్గల్, పాములపర్తి, నర్సంపల్లి, వేలూరు గ్రామాల్లో పాత ట్యాంకులు ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు ఆర్‌డబ్ల్యూఏస్ అధికారులు నిర్ధరించారు. వాటిని కూల్చివేయడమే శ్రేయస్కరమనుకున్నారు. నర్సంపల్లి ట్యాంకు పాఠశాల ఆవరణలోనే ఉండడంతో పిల్లల రక్షణ దృష్ట్యా ఇటీవలే దానిని అధికారులు కూల్చివేశారు. అదేవిధంగా నివాసాల మధ్య ఉన్న నెంటూరు, నాచారం గ్రామాల్లోని ట్యాంకును నెలరోజుల క్రితం కూల్చేశారు.

పుణ్యక్షేత్రం వద్ద ప్రమాదకరంగా..

జిల్లాలో సుప్రసిద్ధమైన నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ క్షేత్రానికి ప్రతినిత్యం భక్తుల తాకిడి ఉంటుంది. ఇక్కడి భక్తుల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 1986వ సంవత్సరంలో విశాలమైన బండ మీద 40 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించారు. ముప్పై ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ట్యాంకు ప్రస్తుతం ఊచలు తేలి, పగుళ్లు ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా మారింది. పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు ట్యాంకు నీడలో చల్లని వాతావరణం ఉంటుందని వంటలు చేసుకుంటూ అక్కడే సేదతీరుతుంటారు. ట్యాంకు కుప్పకూలితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ. అదే విధంగా పాములపర్తి ఎస్సీ వాడలోని 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రక్షిత ట్యాంకు, వేలూరులో అంతే సామర్థ్యం కలిగిన పాత ట్యాంకు, వర్గల్ మండల కేంద్రంలోని 120 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు శిథిలావస్థకు చేరా యి. ఈ ట్యాంకులను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేయాల్సిన బాధ్యత గ్రామీణ రక్షిత నీ టి సరఫరా విభాగంపై ఉంది.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి



నాచగిరి పుణ్యక్షేత్రంలో భక్తుల తాకిడి ఎక్కువ. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ట్యాంక్‌తోనే నీటి సరఫరా జరుగుతుంది. ఈ ట్యాంకును కూల్చేసేముందు ఆర్‌డబ్ల్యూఏస్ అధికారు లు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సి ఉంది. పక్కనే జెడ్పీ గెస్ట్‌హౌస్ ఆవరణలో వృథాగా ఉన్న రక్షిత ట్యాంకు ను ఆలయానికి అనుసంధానం చేస్తే బాగుం టుంది.

–సుధాకర్‌రెడ్డి (ఈఓ–నాచగిరి టెంపుల్)

కూల్చివేతకు ప్రతిపాదనలు చేస్తాం..



నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ క్షేత్రంలో ట్యాంకు ముప్పయి ఏళ్ల కింద కట్టిండ్రు. అది పూర్తిగా శిథిలావస్థకు చేరిన మాట వాస్తవం. దానిని కూల్చిసేందుకు గ్రామపంచాయతీలో తీర్మానం కూడా చేశాం. త్వరలోనే ఆర్‌డబ్ల్యూఏస్ అధికారుల పర్యవేక్షణలో ట్యాంకును కూల్చివేస్తాం.

–గూడూరి శ్రీనివాస్ (సర్పంచ్–నాచారం)

న్యూస్ బాక్స్

హరితహారంలో భాగస్వాములు కావాలి



గజ్వేల్ : మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛంధంగా భాగస్వాములు కావాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రజ్ఞాపూర్‌లో గల శ్రీనిధి హోమ్స్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ దుంబ ల అరుణభూపాల్‌రెడ్డి, కమిషనర్ శంకర్, కౌన్సిలర్లు తుమ్మ నర్సింలు, గజ్వేల్ నర్సింలు, టీఆర్‌ఎస్ నాయకులు రేగొండ, టీపీఓ నర్సింహరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

వస్త్రాల వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ వస్త్రా వర్తక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. సోమవారం రాత్రి పట్టణంలోని దొంతుల ప్రసాద్‌గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో బట్టల వర్తక సంఘం సభ్యులంతా కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుమ్మ మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఆరుగొండ రాజు, కార్యదర్శిగా పేర్ల శ్రీనివాస్, కోశాధికారిగా అత్తెల్లి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా జూలూరి నర్సింలులతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

రిమ్మనగూడలో రాస్తారోకో

గజ్వేల్‌రూరల్ : గజ్వేల్ మండలం రిమ్మనగూడలోని ఎస్సీ కాలనీలో కరెంటు బిల్లులు నెపంతో రెండ్రోజులుగా కాలనీకి విద్యుత్ సరఫరా నిలిపివేయడాన్ని నిరసిస్తూ మంగళవారం రాత్రి రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. సుమారు అరగంటకుపైగా సాగిన ఈ రాస్తారోకో వల్ల వాహనాలు నిలిచిపోయి రాజీవ్ రహదారి స్తంభించింది. బిల్లుల చెల్లింపునకు సమయం ఇవ్వకుండా కాలనీ మొత్తం అంధకారంలో ఉంచారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకోను విరమింపజేయడంతో విద్యుత్ అధికారులు కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



కొండపాక(గజ్వేల్): మా గ్రామం సిర్సనగండ్ల మధిర గిరాయిపల్లి గ్రామానికి బస్సులు రావడం లేదు.రోజు పై చదువుల కోసం మా ఊరి పిల్లలు సుమారు 20 మంది సిర్సనగండ్ల, సిద్దిపేటకు తిప్పలు పడుతూ వెళ్లాల్సి వస్తోంది. దీంతో పాటు ఏ వస్తువులు కొనుక్కోవాలన్నా సిద్దిపేటకు వెళ్లాలే. బస్సులు రాక మా ఊరి పిల్లగాల్ల చదువులు ఆగామైతన్నయ్. దవాఖానకు పోవాలంటే బాగా తిప్పలైతంది.కాస్త ఆర్టీసొళ్లు పట్టించుకోని మాగ్రామానికి బస్సు సౌలత్ కల్పించాలి.

–ముక్కెర బాల్‌నర్సయ్య, గిరాయిపల్లి

క్రీడలతో మెరుగైన ఉపాధి అవకాశాలు



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న సతీష్

గజ్వేల్‌రూరల్ : క్రీడలతో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం, ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా మంగళవారం పోలీస్‌శాఖ, పీఈటీఏ, గజ్వేల్ స్పోర్ట్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం 2కే రన్ జరిగింది. అనంతరం జాతీయ స్థాయిలో నాలుగుసార్లు ఫుట్‌బాల్ టీంకు కెప్టెన్‌గా వ్యవహరించిన గజ్వేల్ సీఐ సతీష్‌ను పీఈటీఏ సభ్యులు ఘనంగా సన్మానించారు. క్రికెట్‌లో జాతీయ స్థాయిలో అండర్–19లో ప్రతిభ కనబర్చిన నవీన్, నర్సింలు, సాఫ్ట్‌బాల్‌లో సంజయ్, భాగ్యశ్రీ, సహస్ర, సిరిచందనలను సన్మానించారు. మంగళవారం ఉదయం 7గంటలకు పట్టణంలోని వివేకానంద చౌరస్తా వద్ద ప్రారంభమైన 2కే రన్ ప్రజ్ఞాపూర్ ఐడీబీఐ బ్యాంకు వరకు కొనసాగింది. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో తొగుట సీఐ వెంకటేశం, పట్టణ కమిషనర్ శంకర్, గజ్వేల్, కుకునూర్‌పల్లి ఎస్‌ఐలు కమలాకర్, సంతోష్, జీపీపీ ఆర్టీసీ డిపో మేనేజర్ పాల్, పీడీ ఎలియాస్‌రావు, జాతీయ యువజన అవార్డు గ్రహిత దేశబోయిన నర్సింలు, హైదర్‌పటేల్, పీఈటీలు విజయరేఖ, రవికుమార్, శివప్రసాద్, నాగేష్, నరేష్, కనకరాజు, సజన్‌లాల్, సంతోష్, యువజన సంఘాల ప్రతినిధులు సాదక్, వినోద్, కుమార్, రాజు ఉన్నారు.



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి
(శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

ఓం గణేశాయ..!

కొండపాక(గజ్వేల్)మండల పరిధి లోని సిర్సనగండ్లలోని ప్రధాన చౌరస్తా వద్ద యువ చైతన్య మిత్ర మండలి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు ఎంతో ఆకర్శణగా నిలుస్తున్నాడు. గణ నాథున్ని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తు న్నారు. విద్యుత్ వెలుగుల్లో గణేశుడు దేదీప్యమానంగా ఉన్నాడు.



రింగురోడ్డు పనులను వేగవంతం చేస్తాం

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- భూసేకరణ, పనుల ప్రగతిపై సమీక్ష

గజ్వేల్ : గజ్వేల్ రింగురోడ్డు పనులను వేగవంతం చేస్తామని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి, గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి, 'గడా' ఓఎస్డీ హన్మంతరావు, ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ రవీందర్‌రావులతో కలిసి రింగు రోడ్డు భూసేకరణ, పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రింగురోడ్డుతో పాటు దానికి అనుబంధంగా నిర్మించనున్న రేడియల్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణను సైతం పూర్తి చేసి పనులు జోరుగా సాగేలా చూస్తామన్నారు.



గజ్వేల్‌లో రింగురోడ్డు పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

అదే విధంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్లను సైతం పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షలో నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్‌చైర్మన్ దుంబాల అరుణ, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ రాధాకృష్ణ, ఈఈ బాల్‌నర్సయ్య, గజ్వేల్ తహసీల్దార్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపుత్ర గజాననా..



గజ్వేల్‌రూరల్ : పట్టణంలోని బీఎంఆర్ డిగ్రీ కళాశాలలో కొలువుదీరిన గణపయ్యకు టీఎస్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్‌రెడ్డి మంగళవారం విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్, బాల్‌రాజు, జాన్సన్‌రెడ్డి, శ్రీకాంత్, సందీప్ ఉన్నారు.

వర్గల్(గజ్వేల్):మండలంలో నాచారంలో 'రాక్‌స్టార్ యూత్'తో పాటు అనేక సంఘాలు వాడవాడలా మండపాల్లో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు.

పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా శివశంకర్

గజ్వేల్‌రూరల్ : పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా గజ్వేల్‌కు చెందిన శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిద్దిపేటలో ఇటీవల జరిగిన పీఆర్టీయూ శాఖ ఎన్నికల్లో సభ్యులు ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శివశంకర్ గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ ముందుండి పోరాడుతుందన్నారు. జీపీఎఫ్‌ను సంగారెడ్డి నుంచి సిద్దిపేట జిల్లాకు మార్చాలన్నారు. తనను జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నుకున్న సందర్భంగా పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా శివశంకర్ ఎన్నికవడంపై గజ్వేల్ మండల పీఆర్టీయూ మండల అధ్యక్షులు బషీరుద్దీన్, ప్రధాన కార్యదర్శి కే. హనుమంతారెడ్డి, రాష్ట్ర బాధ్యులు వి. జైపాల్‌రెడ్డి, భాగ్యరెడ్డి, ఎండీ. కరీమొద్దీన్, రామకృష్ణారెడ్డి, జానకీరాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వేమారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పి. శ్రీనివాసరావు, ఎం. భాస్కర్, అజయ్‌రెడ్డి, అబ్దుల్లా, నాగలక్ష్మీ, ఉమారాణి, నాయకులు పోచయ్యగౌడ్, శ్రీనివాస్, లింగం, ఎం. చంద్రశేఖర్, అంజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నెంటూరు, మజీద్‌పల్లిలో హెల్త్‌క్యాంపు

వర్గల్(గజ్వేల్):వానాకాలం వ్యాధుల సీజన్‌లో ఊరూరా 'ఆయుష్' హెల్త్ క్యాంపులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఊరటనిస్తున్నాయి. 'జాతీయ ఆయుష్ మిషన్' కార్యక్రమాల్లో భాగంగా మూడు రోజుల క్రితం గౌరారం, వర్గల్‌లో, సోమవారం నాచారం, వేలూరులో, తాజాగా మంగళవారం నెంటూరు, మజీద్‌పల్లిలో ఆయుష్ వైద్యుల బృందం హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. డాక్టర్ ఉమాదేవి నేతృత్వంలో వైద్యులు జ్యోతి, రాణిశర్మ, నాగమణి, సయాద్ శిబిరానికి హాజరైన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 235 మంది రోగులు ఈ శిబిరంలో పరీక్షలు జరిపించుకున్నారు.

న్యూస్ బాక్స్

108 అంబులెన్స్‌లో ప్రసవం

తల్లి కూతురు క్షేమం

వర్గల్(గజ్వేల్):పురిటి నొప్పులతో అల్లాడుతున్న మహిళకు ములుగు 108 అంబులెన్స్ సిబ్బంది పురుడు పోశారు. మంగళవారం రాత్రి వర్గల్ నుంచి గజ్వేల్ ఆస్పత్రికి గర్భిణిని తరలిస్తుండగా మార్గమధ్యంలో ఈ సంఘటన జరిగింది. పసిపాపకు జన్మనిచ్చింది. శామీర్‌పేట మండలం కొల్తూరుకు చెందిన ఉద్దెమర్రి నవనీత కాన్పు నిమిత్తం తల్లిగారి గ్రామమైన వర్గల్ మండలం తున్కిఖాల్సాకు వచ్చింది. పురిటినొప్పులతో బాధపడుతున్న నవనీతను మంగళవారం వర్గల్ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడి వైద్యులు ఆమెను గజ్వేల్ ఆస్పత్రికి రెఫర్ చేస్తూ ములుగు 108 సిబ్బందికి సమాచారం చేరవేశారు. ఆమెను రాత్రి 7.30కు గజ్వేల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు పెరిగాయి. వెంటనే అప్రమత్తమైన ఈఎన్‌టీ శ్రీహరి, పైలట్ కొండల్‌రెడ్డి వాహనం పక్కకు ఆపేశారు. కాన్పు చేశారు. తొలికాన్పు నార్మల్ డెలివరీ కాగా నవనీత పండంటి పసిపాపకు జన్మనిచ్చింది. తల్లి పాప క్షేమంగా ఉండగా వారిరువురిని అంబులెన్స్ సిబ్బంది గజ్వేల్ ఆస్పత్రిలో చేర్పించారు.

వీరభద్రీయ కుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

గజ్వేల్‌రూరల్ : పొట్టకూటి కోసం ఊరూరా తిరుగుతూ జీవనం గడుపుతున్న తెలంగాణ వీరభద్రీయ కుల(సంచార జాతులు) సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ఆ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులు అగుల్ల రమేష్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా విడిపోయిన వీరభద్రీయ కుల కేంద్ర, రాష్ట్ర కమిటీలు నేడు ఏకం కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి చెవ్వ చిత్తరంజన్, కోశాధికారి దశరథ, వీరేశం, సాయిలు పాల్గొన్నారు.

కుట్టు మెషీన్లు అందజేత

జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఎస్‌సీవీ రోస్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుట్టు మెషీన్ కేంద్రానికి మంగళవారం సంస్థ సభ్యులు 6 మెషన్లను అందించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ సీలో మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి వైపు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యు లు క్యాథలిన్, క్రిమోసీ, శ్వేత, ఎంపీటీసీ భాస్కర్ పాల్గొన్నారు.

Zone Guide

రేపు సర్వసభ్య సమావేశం

వర్గల్(గజ్వేల్):మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అనంతుల శ్రీనివాస్ తెలిపారు. ఎంపీపీ గడ్డమీది కళావతి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశమందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు వర్గల్‌లో ప్రజాదర్బార్

వర్గల్(గజ్వేల్):గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనులపై బుధవారం వర్గల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ ప్రజాదర్బార్ కార్యక్రమం ఉంటుందని ఏపీఓ నాగలక్ష్మి తెలిపారు. ఈ సభలో గ్రామాలవారీ పనుల వివరాలు, పనులు జరిగిన తీరు, అవకతవకలు జరిగాయా తదితర అంశాలు, పనుల వారీగా, గ్రామాల వారీగా సామాజిక తనిఖీ బృందం నివేదిక సమర్పిస్తుందన్నారు.

నేడు నాచగిరిలో హుండీ లెక్కింపు

వర్గల్(గజ్వేల్):నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు హుండీ లెక్కింపు జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు కూడా పాల్గొన్నాలని నిర్వాహకులు చెప్పారు.

ఇంటర్వ్యూ





ప్రియాంక
అంశం : భూసార పరీక్ష
ఏఈఓ, గజ్వేల్

సాక్షి: భూసార పరీక్ష వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది ?

అధికారి: భూసార పరీక్షల వల్ల రైతులు సాగుచేసే పంటలకు సంబంధించి పూర్తి వివరాలు ముందే తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష వల్ల నేల స్థితిగతులను తెలుసుకునే అవకాశం ఉంది. ఆ నేల క్షార సంబంధమైనదా...? ఆమ్ల సంబంధమైనదా..? తటస్థమైనదా అనే అంశాలు తెలుస్తాయి. ఆమ్ల, క్షార, తటస్థ లక్షణాలను పీహెచ్ అంటే ఉదజని సూచిక ద్వారా తెలియజేస్తారు. ఉదజని సూచిక 6–7ఉన్నప్పుడు ఆ భూములను తటస్థ భూములుగా, 6కంటే తక్కువగా ఉంటే ఆమ్ల భూములుగా, 7కంటే ఎక్కువగా ఉంటే క్షార భూములుగా గుర్తింస్తాం.

సాక్షి:భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయి ?

అధికారి: భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమిలో ఉండే నత్రజని, భాస్వరం, పొటాష్‌తో పాటు ద్వితీయ సూక్ష్మ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుస్తుంది. ఉదజని సూచిక ఆమ్లంవైపు తగ్గినా, క్షారంవైపు పెరిగినా మొక్కలకు పోషకాల అందుబాటు తగ్గి క్షీణించి పంట మొక్కలు చనిపోతాయి. అయితే రైతులు సాగుచేసే పంటలను బట్టి ఎరువులు, రసాయనాలు ఎంత మోతాదులో వినియోగించాలనేది తెలుసుకోవచ్చు.

సాక్షి: భూసార పరీక్షలు ఎప్పుడు చేయించుకోవాలి ?

అధికారి: రైతులు ఖరీఫ్‌కు ముందు, రబీకి ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలి. ఇందుకోసం పంటలు కోతలు పూర్తయిన తర్వాత మరోపంట సాగుచేసే ముందు రైతులు తమ భూముల్లోని మట్టి నమూనాలు సేకరించి వ్యవసాయాధికారులకు అందిస్తే మినీ సాయిల్‌టెస్ట్ ద్వారా ఫలితాలు తెలుపుతారు.

సాక్షి: దీని వల్ల రైతులకు ఎలాంటి మేలు జరుగుతుంది ?

అధికారి: రైతులు పంటలు సాగుచేసే ముందు భూసార పరీక్ష చేయించుకోవడం ద్వారా ఆ భూమియొక్క పూర్తి వివరాలు తెలుస్తాయి. భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్‌ల పరిణామం ఏమేరకు ఎంటుందో తెలుసుకోవచ్చన్నారు. –గజ్వేల్‌రూరల్



వ్యాయామ విద్య.. మిథ్య

- తొమ్మిది పాఠశాలల్లో ఆటల సార్లు కరువు
- విద్యార్థులు క్రీడలకు దూరం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

అక్కన్నపేట(హుస్నాబాద్) :

విద్యార్థి క్రీడలు సర్వతోముఖాబివృద్ధికి శారీరక ,మానసిక అంశాలు ఎంతగానో దోహదం చేస్తాయి. ర్యాంకులు, డబ్బులకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఎలాగు వ్యాయామ టీచర్లకు ప్రాధాన్యత ఉండదు. ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలలు కొంత భిన్నంగా కనిపించనా... వ్యాయామ ఉపాధ్యాయుల(పీఈటీ) నియామకాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారు. పాఠశాలల్లో పీఈటీలను నియమిస్తే క్రీడలతో పాటు యోగాసనాలు నేర్చుకునే వీలుంటుంది.

పాఠశాలలు తొమ్మిది..

మండలంలో తొమ్మిది ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. గౌరవెల్లి బాలబాలిక ఉన్నత పాఠశాలకు మాత్రమే పీఈటీ ఉన్నారు. మిగతా పాఠశాలల్లో పీఈటీల నియామకం జరగలేదు. వీటితో పాటు నూనతంగా ఏర్పాటైన అక్కన్నపేట మండల కస్తూరిబా పాఠశాలలో కూడా



క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు (ఫైల్)

వ్యాయామ ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగానే ఉంది.

క్రీడలకు దూరం..

ప్రతి సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తుంటారు. కానీ ఎస్జీఎఫ్ క్రీడల నిర్వహణకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించడంలేదు. పోటీల్లో పాల్గొనే పాఠశాలల నుంచి రూ.250లు వసూలు చేసి పోటీలు నిర్వహించాల్సి వస్తోంది.

క్రీడలపై 3ఆర్‌ల ప్రభావం..

ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహిస్తున్న 3ఆర్‌ల కార్యక్రమం వల్ల విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఈ ప్రోగ్రాం నిర్వహణలో ఉపాధ్యాయులు బిజీగా ఉండడంతో ఆటల షెడ్యూల్ సిద్ధం చేయలేకపోతున్నారు. ఓ వైపు పీఈటీల ,క్రీడా మైదానాల కొరత, నిధుల లేకపోవడం క్రీడల నిర్వహణ సందిగ్ధంలో పడింది.


అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పాఠశాలల్లో పీఈటీల కొరత గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.కొన్ని హైస్కూళ్లలో మాత్రమే ఆట స్థలాల కొరత ఉంది. ఎస్జీఎఫ్‌కు నిధులు ఏమి విడుదల కావు .కేవలం పైకా క్రీడలకు మాత్రమే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయి.

–మారంపెల్లి అర్జున్, ఎంఈఓ, అక్కన్నపేట

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



విద్యాతో పాటు క్రీడ రంగం కూడా సమానంగా ఉంటాయి. ఆట స్థలాలు,సౌకర్యాలు లేక విద్యార్థులో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయలేకపోతున్నారు. పెద్ద మండలమైన అక్కన్నపేట మండలంలో ఒక్కరే పీఈటీ ఉండడం దారుణం.

–కొయ్యడ సృజన్‌కుమార్, సీపీఐ నాయకుడు



హరితహారం కార్యక్రమంలో భాగంగా తీసిన గుంతలు అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు శాపంగా మారుతున్నాయి. అక్కన్నపేట మండలంలోని గోవర్థనగిరి గ్రామంలో ఇటీవల రోడ్డుకు ఇరు వైపులా మొక్కలు నాటేందుకు తీసిన గుంతల్లో మొక్కలు నాటలేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం స్తంభవిస్తోందోనని ప్రయాణికులు భయపడుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

న్యూస్ బాక్స్

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి

కోహెడ(హుస్నాబాద్): పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యాక్షుడిగా అన్నాడి మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, దర్శనాల నారాయణ తెలిపారు. జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శులుగా లక్ష్మి, రాములు, రమణారెడ్డి, రవీందర్ ఎన్నికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అసోషియేట్ అధ్యక్షులు రాంమనోహర్‌రెడ్డి, మహిళ ఉపాధ్యక్షులు భాగ్య, కార్యదర్శి బాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్

హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని సెయింట్ జోసఫ్, మామ్ కిట్స్, మోడల్ స్కూల్, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్, రెండు ఆశ్రమ పాఠశాలలు, అక్కన్నపేట మండలంలోని తెనుగుపల్లె ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమాల్లో వెంకటేశం, శ్రీనివాస్ వినీత్, కనకయ్య, సౌందర్య, రవీందర్ రెడ్డి, బాపురావు, కొమురయ్య, సారమ్మ, లిల్లీ మేరీ, రూతమ్మ, స్వరూప, జేబున్నీసా, పద్మావతి లున్నారు.

అక్రమ కేసులు దారుణం

మద్దూరు(హుస్నాబాద్): ప్రజా సమస్యలు పరిష్కరించాలని అడిగినందకు అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేయడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి అన్నారు. మంగళవారం ఆమే విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18వ తేదీన ప్రజాసమస్యలను పరిష్కరించాలని సర్వసభ్య సమావేశంలో వినతి పత్రం అందించినందుకు విపక్ష నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎర్రబచ్చల శ్రీనివాస్, విజేందర్, తాజ్ మహ్మద్, గద్దల మహేందర్, షఫీ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

హుస్నాబాద్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి, పాత పెన్షన్‌ను అమలు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడ్డం లక్ష్మారెడ్డి డిమాండ్ చేశాడు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీఎస్ఈఏ ఆధ్వర్యంలో మంగళవారం సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించనున్నారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటరమణారెడ్డి, వెల్దండి సత్యానారాయణ, నాయకులు శంకర్‌నాయక్, సంపత్‌రెడ్డి, ఈర్యా నాయక్, మల్లయ్య, తిరుపతి, మల్లేశం, కిరణ్, రాజ్‌మహ్మద్, తిరుపతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌బాబు, సుధాకర్ తదితరులున్నారు.

కోహెడ(హుస్నాబాద్): ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దును కోరుతూ.. ఇటీవల ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టారు. మంగళవారం ఉపాధ్యాయుల సెలవుకు టీటీజేఏసీ మండల ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ విధానాన్ని రద్దు చేసేవరకు నిరసన పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్లంకి భాస్కర్‌రెడ్డి, దర్శనాల నారాయణ, పందిల్ల సదయ్య, తిరుపతినాయక్, సారయ్య, పుష్పలత, పొన్నాల బాలయ్య, మల్లారెడ్డి, రవూఫ్, రమేశ్‌రెడ్డి, బాబు, రాజమౌళి, స్వరణ్‌సింగ్, రాజిరెడ్డి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు మండల తపస్ ఆధ్వర్యంలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతూ మండలంలోని దూల్మిట్ట గ్రామంలోని జయశంకర్ సారు విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు డి.రాకేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభత్వం వెంటనే పాత పెన్షన్ విధానన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బాల భాస్కర్, రవి, సుజాత, కల్పన, సిద్దారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండల పంచాయతీరాజ్ సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు కోరుతు మంగళవారం ఎంపీడీఓ కొత్త అశోక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో తిరుపతి, వేణు, లావణ్య, సుమన్, శ్రీకాంత్‌లు తదితరులున్నారు.

ఎంఈఓపై చర్య తీసుకోవాలి

హుస్నాబాద్ : మండల విద్యాధికారి అర్జున్ విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని, ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం డీఈఓ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు సీపీఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్ తెలిపారు. మూడు నెలలుగా విధులకు హాజరుకావడం లేదన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు జనార్దన్, నరేశ్, రాంరెడ్డి, గణేశ్, బాబులున్నారు.

లోకల్ వాయిస్

ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి




అక్కన్నపేట(హుస్నాబాద్) : నూతనంగా ఏర్పాటైన మండల కేంద్రంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కేవలం తహసీల్దార్, పోలీస్ స్టేషన్‌ను మాత్రమే ఏర్పాటు చేశారు. మిగితా అన్ని శాఖలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉంచాలి. అపుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

–ముత్యాల సంజీవ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు

మన హుస్నాబాద్
సాక్షి సిద్దిపేట
బుధవారం | ఆగస్టు | 30 | 2017



వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)



పశువులతో ఇబ్బందులు

హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్‌లో నడిరోడ్డుపై నుంచి నిత్యం గేదెలు ఇతర పశువులు వెళ్తూ వాహనాలదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఎంత హారన్ కొట్టినా జరగవు గాక జరగవు. ప్రయాణికులే స్పీడ్ తగ్గించి తప్ప కొని ఆగి మరీ పక్క నుంచి వెళ్లాలంతే.

-అక్కన్నపేట(హుస్నాబాద్)

హరితహారం ఎరుగని భల్లునాయక్‌తండా

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని మీర్జాపూర్ పంచాయతీ పరిధిలోని భల్లునాయక్‌తండాకు హరితహారం కార్యక్రమం ఉందని కూడా తెలువదని గిరిజనులు రవికుమార్, తిరుపతి, రమేశ్ తదితరులు మంగళవారం అన్నారు. సీఎం కేసీఆర్ హరితహారంలో మొక్కలు నాటి చెట్లు పెంచాలని ప్రచారం చేస్తుంటే మా గిరిజన తండాలకు ఒక మొక్క కూడ ఇస్తాలేరని అవేదన వ్యక్తం చేశారు. ఊరంత రోడ్ల పక్కన మొక్కలు నాటుతున్నారు. ఇంటింటికి పండ్ల మొక్కలు ఇచ్చి పెంచాలని చెప్పుతున్న అధికారులు మా గిరిజన తండాను విస్మరిస్తున్నార న్నారు. అధికారులు స్పందించి మా తండాలో మొక్కలు నాటించాలి.

కార్మికుల సంఘం కార్యవర్గం ఎన్నిక

హుస్నాబాద్: గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల సమావేశం మంగళవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు మండలాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హుస్నాబాద్ మండల అధ్యక్షుడిగా గంగారపు దుర్గయ్య, ఉపాధ్యక్షులు కాసర్ల సదానందం, చెప్యాల నర్సమ్మ, కార్యదర్శి బంటు రాజమల్లయ్య, సహాయ కార్యదర్శిగా తాడూరి లక్ష్మణ్, కోశాధికారిగా బోనగిరి రమేష్‌లను ఎన్నుకున్నారు. అక్కన్నపేట అధ్యక్షుడిగా మాతంగి సమ్మయ్య, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, వెంకటయ్య, లక్ష్మి, కార్యదర్శి భూక్య రమశ్‌నాయక్, సహాయ కార్యదర్శిగా గాదర్ల నాగభూషణం, కోశాధికారిగా గొల్లపల్లి ఎల్లయ్యను ఎన్నుకున్నారు.

హుస్నాబాద్‌కు వైకుంఠ రథం

హుస్నాబాద్ : పేద కుటుంబాల్లో ఎవరైన చనిపోతే వారి మృత దేహాలను శ్మశానవాటికకు తరలించేందుకు వైకుంఠ రథం త్వరలోనే హుస్నాబాద్ పట్టణానికి చేరనుంది. ఇటీవల మంత్రి హరీశ్‌రావు వారం రోజుల్లో వైకుంఠ రథం అందిస్తామని మాట నిలబెట్టుకున్నాడు. మంగళవారం నగర పంచాయతీ కమిషనర్ కుమారస్వామి కరీంనగర్‌లోని ఓ షోరూంలో ఈ వాహనాన్ని పరిశీలించారు. వైకుంఠ రథం కొనుగోలు కోసం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ నిధుల నుంచి రూ.10,14,600 మంజూరు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

తెలుగు భాషను రక్షించుకోవాలి

హుస్నాబాద్ : మాతృభాష సంస్కృతీ సంస్కారాలకు, నైతిక విలువలకు పునాదిలాంటిదని, అలాంటి తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నాదమునుల రామారావు అన్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని విజన్ టుడే కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స, నేడు దేశభాషలందు తెలుగు లెస్సు అని, తెలుగు భాషను కాపాడులేకపోతే జాతికి తెగులు పడుతుందన్నారు. కార్యక్రమంలో కవులు పోలోజు రాజ్‌కుమార్,సుదర్శన్, వెల్పుల కనకయ్య తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

తెలుగు భాషపై మమకారం పెంచుకొని భాష సంస్కృతి, ఔన త్యాన్ని ప్రతి ఒక్కరూ చాటిచెప్పినప్పుడే తెలుగు భాష వికాసం చెందుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన విద్యార్థులకు సూచించారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలుగు భాష గొప్పతనంపై కళాశాలలో సమావేశం నిర్వహించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

హుస్నాబాద్ : తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీఓ శంకర్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ సమయంలో విమోచన దినోత్సవంపై ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ విద్యాసాగర్, కందుకూరి సతీశ్‌కుమార్, నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, ఒగ్గోజు వెంకటేశ్వర్లు, రవీందర్, చంద్రమౌళి, నర్సయ్య, భీమేశ్వర్, రాము, ఆంజనేయులు, రాజ్‌కుమార్, వెంకట్‌రెడ్డిలున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీపై సమీక్ష

మద్దూరు(ముస్నాబాద్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బతుకమ్మ చీర పంపిణీపై మంగళవారం హుస్నాబాద్ ఆర్డీఓ శంకర్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయన్ని సందదర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మండలంలో రేషన్ కార్డ్‌ల ఆధారంగా 13, 713 మందికి చీరలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. చీరలను పంపిణీని చేయుటకు నలుగురు అధికారులతో కమిటీ(వీఓ, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఏపీఎం) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ రికార్డ్‌ల సవరణలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మతో హరితహారంపై సమీక్ష నిర్వహించాడు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శైలజ, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆర్‌ఐ సంతోష్, వీర్వోలు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం



సన్మానిస్తున్న సుభాశ్, తదితరులు

కోహెడ (హుస్నాబాద్): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు (ఫిజికల్ డైరెక్టర్) ఎస్.సారయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, హెచ్‌ఎం. బుడుగు రాజేందర్, ఎస్‌ఎంసీ చైర్మన్ గాజుల వెంకటేశ్వర్లు, సుంకరి లక్ష్మారెడ్డి, పిడిశెట్టి రాజు, సంగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

సెప్టెంబర్ 4న బీజేపీ సభ

మద్దూరు(హుస్నాబాద్): సెప్టెంబర్ 4న బైరాన్‌పల్లిలో 10వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహింస్తున్నట్లు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుగంటి రాందాసు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడితో 4న బైరాన్‌పల్లిలో అమరుల స్థూపం వద్ద నివాళులర్పించి సెపెటంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో బైరాన్‌పల్లికి రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి , కిరణ్ కుమార్, నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, బాలేశ్‌లు పాల్గొన్నారు.

సమావేశం వాయిదా

హుస్నాబాద్ : ఈ నెల 30న నిర్వహించనున్న టీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం వాయిదా పడినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి మంగళవారం తెలిపారు. తిరిగి సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

కృష్ణవేణి స్కూల్లో ఆటలపోటీలు

హుస్నాబాద్ :

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. విద్యార్థుల మధ్య విద్యార్థులు, విద్యార్థుల మధ్య ఉపాధ్యాయులతో క్రీడా పోటీలు నిర్వహించారు. టగ్ ఆఫ్ వార్, క్యారమ్స్, హ్యాండ్‌బాల్ పోటీలు పోటా పోటీగా తలపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బోబన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జోస్ నెడుతుండం, అకాడమిక్ డైరెక్టర్ బైజు వర్గీస్, డైరెక్టర్ గుండు కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



విజయలక్ష్మి
అంశం : కల్తీమద్యం
ఎక్సైజ్, సీఐ

సాక్షి : హుస్నాబాద్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఏఏ మండలాలు వస్తాయి?

అధికారి: హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, నంగునూర్, బెజ్జంకి మండలాలు వస్తాయి.

సాక్షి : ఈ సంవత్సరం ఎన్ని లీటర్ల సారాను పట్టుకున్నారు?

అధికారి: ఇప్పటి వరకు 250 లీటర్ల సారా పట్టుకున్నాం.

సాక్షి : ఈ సంవత్సరం ఎన్ని కేసులు నమోదు చేశారు?

అధికారి: ఈ సంవత్సవరం 150 కేసులు నమోదు చేశాం.

సాక్షి : ఎంత మందిని బైండోవర్ చేశారు?

అధికారి: ఇప్పటికీ 500 మందిని బైండోవర్‌లు చేశాం. ఐదుగురికి రూ.1లక్షల జరిమానా విధించాం.

సాక్షి : సారా అమ్మకాలు మానివేసిన వారికి జీవనోపాధి ఎలా కల్పిస్తున్నారు?

అధికారి: రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా బాధితుల పునరావాసం పథకం చేపట్టింది. దాంతో వారికి వారి వృతి రీత్యా ఏ పని ఎంచుకుంటే దానికి రూ.లక్షలు వరకు రుణం అందజేస్తున్నారు.

సాక్షి : ఈ పథకం ద్వారా ఎంత మందికి ఉపాధి కల్పించారు?

అధికారి: 46 మందిని గుర్తించాం.ఒక్కొక్కరికీ రూ.2లక్షలు రుణాలు అందజేశాం.

సాక్షి : మద్యం దుకాణాల మీద దాడులు నిర్వహిస్తున్నారా?

అధికారి: దాడులు నిర్వహిస్తున్నాం. కల్తీ మద్యం అమ్మిన వారిపై కేసులు నమోదు చేస్తున్నాం.

–అక్కన్నపేట(హుస్నాబాద్)